



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 6, జూలై, 2025


- పట్టా లేనివారు భూములు తీసుకున్న వైనం
- ప్రశ్నిస్తే చంపేస్తారా?
- కథనాలపై కన్నెర్ర
- కేసులు వాళ్ళకి.. భూములు వీళ్ళకా?



# ఆ గిరిజనులకు అన్యాయం చేసిందెవరు?

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండలం విజయ కాలనీకి చెందిన 28 మంది గిరిజనులకు 2005వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం మనిషికి సుమారు అర ఎకరం చొప్పున పట్టాలు మంజూరు చేసింది.వారు తమదే అనుకుంటున్న భూమిలో 2021వ సంవత్సరంలో ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి ప్రయత్నాలు జరగడంతో పేద గిరిజనులను ఆ ప్రయత్నాలను అడ్డుకుని పదిహేను రోజుల వరకూ పోరాడారు.అధికారులు తమ ప్రయత్నాలను విరమించి ఏకలవ్య పాఠశాలను వేరే చోట నిర్మించారు.అనంతరం పోరాటానికి నాయకత్వం వహించిన రాజకీయ పార్టీ నాయకుల నేతృత్వంలో గిరిజనులకు ఒక్కొక్కరికి నలభై సెంట్ల చొప్పున భూమిని పంచారు.అయితే ఈ పంపకం చాలా ఆప్యాయంగా జరిగిందనే విమర్శలు అప్పటి నుండి ఉన్నాయి. మా మనుషులు అని పేద గిరిజనులు భావించిన వారే తమని మోసం చేసి పట్టా లేకున్నా తాము కూడా పట్టా ఉన్నవారి కంటే ఎక్కువ భూమి తీసుకున్నారని సమాచారం. 10 సెంట్లు తగ్గిన పట్టాదారులైన గిరిజనులు ఎక్కడ గొడవ చేస్తారోనని వారిని మరొక గుట్టపై ఇక్కడ తగ్గిన స్థలం అక్కడ తీసుకోండి అని చెప్పారని వినికిడి. వీరి మాటలను గుడ్డిగా నమ్మిన అమాయక గిరిజనులు మరొక గుట్టపై పాకలు వేశారు.

2లో



# ఆధ్యా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ సక్సెస్

ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ : రక్తనాళాలు వెరికో వేయిన్స్ కాళ్ల వాపులు మరియు లింపాటిక్స్ మరియు యూరాలజీ సమస్యలపై హైదరాబాద్ ఇంటిగ్రో హాస్పిటల్ లోని ప్రముఖ డాక్టర్ ఫయాజ్ ఉల్లా ఖాన్ మరియు డాక్టర్ దీపక్ కుమార్ ఖమ్మంలోని ఆద్య మల్టీస్పెషల్టి హాస్పిటల్ ఉచిత క్యాంపు సందర్భంగా 150 మందికి పైగా ఈరోజు కిడ్నీలు మరియు నరాల మరియు బోదకాలు వంటి వ్యాధులకు సంబంధించి వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు అవసరమైన వైద్యం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నారగాని రాంప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ ఆద్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఖమ్మంలో హైదరాబాద్ దీటుగా మెరుగైన వైద్య సదుపాయాలను అందిస్తూ ఇక్కడ అందుబాటులో లేని స్పెషాలిటీ డాక్టర్స్ ని హైదరాబాదు నుంచి తీసుకువచ్చి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కృతనిచ్చియంతో ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మరీదు వెంకట్ గౌడ్ మరియు కృష్ణ నారగాని సత్యనారాయణ కిరణ్ తదితరులు పాల్గొన్నారు



7లో

# రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తులపై నివేదిక అందించాలి
- రెసిడెన్షియల్ విద్యా సంస్థల నుంచి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి
- ఖమ్మం నగరంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించిన జిల్లా కలెక్టర్



3లో

## నేడు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన


ఆదర్శమూర్తికి అశ్రునివాళి



కీ.శే. Dr. పోదిల వెంకటేశ్వర్లు గారు

Doctorate, Rtd. MEHO, Health Dept. Khammam

1950 - 2025

మంచి మనసు, ఉన్నతమైన వ్యక్తిత్వం మంచితనానికి, మానవత్వానికి మారుపేరుగా ఉంటూ.. అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ ఉన్నతమైన వ్యక్తిత్వ విలువలతో మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేశారు. మీ ఆకస్మిక మరణం మాకు తీరని లోటు... దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో..

కుమారులు - కోడళ్ళు
Dr. పోదిల నాగరాజు - స్వప్న
పోదిల అనిల్ కుమార్ - నాగజ్యోతి

కూతురు - అల్లుడు
అశ్విని - రవికుమార్

మనమల్లు:
షణ్ముఖ కార్తికేయ, శ్యామ్, తేజ, హర్షవర్ధన్, తమోజ్ఞ, కార్తికేయ మరియు అక్కలు బావలు, కోడలు వియ్యంకులు, వియ్యపురాళ్ళు, బంధుమిత్రులు

పెద్దకర్మ
తేదీ: 06-07-2025 ఆదివారం నాడు
మా స్వగృహం H.No: 8-4-202 నిజాంపేట, రాతి దర్వాజ దగ్గర కార్యక్రమం జరుగును.
గమనిక : ఈ ప్రకటననే కార్డుగా భావించగలరని మనవి.

## నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇల్లందు రాక

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఇటీవల ఇల్లందు పట్టణంలో మృతి చెందిన కోంద్రు భద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు నేడు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రానున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్ తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో 2009 నుండి 2014 వరకు భద్రయ్య కలిసి పని చేశారని, పట్టణంలోని 23 వ వార్డు లేక్ పార్క్ ఎదురుగా నివాసం ఉన్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని ఆయన తెలిపారు.

## పిఏసిఎస్ కొత్తగూడెం ఆధ్వర్యంలో హరితహారం



చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పిఏసిఎస్ కొత్తగూడెం ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి ఏ శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు పాల్గొని మునగ గానుగ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి శ్రీదేవి, ఉషా, సొసైటీ సెక్రటరీ పండ్ల సారయ్య సంఘ సిబ్బంది, ఏఈఓ మమత, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

### పెండింగ్‌లో ఉన్న రూ 8వేల కోట్ల స్కాలర్షిప్,ఫీజ్ రియంబర్స్మెంట్ విద్యార్థులకు అందివ్వాలని డిమాండ్ చేసిన ఎస్ఎఫ్ఐ

### తాహశీల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేత




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)- రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పెండింగ్‌లో ఉంచిన 8వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేసారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు పి పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల నుండి ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయక పోవడంతో కళాశాలల యాజమాన్యం విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీనివల్ల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని, ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమైన సందర్భంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలకు మెయింటెనెన్స్ కొరకు రూ 3లక్షల నిధులను విడుదల చేయాలని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పూర్తిస్థాయిలో ఇవ్వాలని కోరారు. ఎస్ఎఫ్ఐ డిమాండ్లు అమలు చేయని పక్షంలో విద్యార్థులతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మండల తహశీల్దార్ టి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పృథ్వీ, రామ్ చరణ్, నవీన్, శంకర్, వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

## మనోహర్ రావుకి నివాళిలర్పించిన సిపిఎం పార్టీ నాయకత్వం



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ పట్టణంలోని ప్రముఖ కాంట్రాక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ క్రమంలో సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ పార్టీ నాయకత్వం మనోహర్ రావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేసారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసారు.

## ఆ గిరిజనులకు అన్యాయం చేసిందెవరు?

మొదటి పేజీ తరువాయి

వైకుంఠధామం పక్కనే ఉన్న భూమిలో తమకు పట్టా లేకపోయినా వాటా తీసుకున్న వ్యక్తులు పట్టాదారులను మరొక గుట్టపైకి పంపించడంలో మర్మమేమిటంటే అప్పటికే అక్కడ సుమారు ఎకరం పైగా ఆక్రమించారని, ఆక్రమించిన భూములకు రక్షణగానే అమాయక గిరిజనులను తన ఆక్రమణలకు అడ్డుపెట్టుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూ ఆక్రమణలపై సూర్య దినపత్రికలో వరుస కథనాలు రావడంతో తాము కబ్జా చేసిన భూములను కాపాడుకునేందుకు పట్టాలు ఉన్న గిరిజనులను మీకు ప్రభుత్వం ఇచ్చిన భూములు పోయేలా సూర్య విలేకరి వార్తలు రాస్తున్నాడని అతడిని లేకుండా చేస్తే తప్ప భూములు దక్కవని రెచ్చగొట్టి విలేకరి ఇంటిపైకి దాడికి పంపారు.ఆ సమయంలో అతడు లేకపోవడంతో శుక్రవారం ఉదయం పది గంటలనుండి పట్టాదారులైన గిరిజనులు, వరద ప్రభావిత ప్రాంతమైన కొత్తపల్లి గ్రామ దళితులకు మాయమాటలు చెప్పి మధ్యాహ్నం 12 తర్వాత అమాయక ప్రజలను విలేకరిపైకి దాడిక, హత్యాయత్నానికి పురిగొల్పారు.

### కేసులు వాళ్ళకి.. భూములు వీళ్ళకా?

నిజాలను నిర్భయంగా రాస్తున్న విలేఖరి పై అమాయక ప్రజలను ఉసిగొల్పి దాడి చేయించితే పోలీసు కేసులు ప్రత్యక్షంగా దాడి చేసిన వారి మీదనే ఉంటాయి. దాడికి సూత్రధారులు మాత్రం ఏ కేసులు లేకుండా కబ్జా చేసిన భూములను అమ్ముకుంటూ ప్రశాంతంగా ఉంటారు. ఈ సూత్రం తెలిసినందువల్లనే పట్టాదారుల కంటే ఎక్కువ భూమిని కబ్జా చేసిన వారు అమాయకులను విలేకరి పై ఉసిగొల్పి తాము పక్కకు ఉన్నారని వినికిడి. అసలు ఆ గిరిజనులకు అన్యాయం చేసింది వార్తలు రాసిన విలేకరా? లేక వారికున్న పట్టా ప్రకారం భూమి ఇవ్వకుండా తగ్గించి తాము తీసుకుని వారిని మరొక ప్రభుత్వ భూమిలోకి పంపిన రాజకీయ పార్టీ నాయకులదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి 30 మంది గిరిజనులకు వారికిచ్చిన పట్టాల ప్రకారం భూమిని ఇచ్చి మిగతా భూమిలో ఆక్రమణలు తొలగించాలని, కబ్జాలకు పాల్పడిన రాజకీయ నాయకులపై వారి పార్టీ రాష్ట్ర నాయకత్వం విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ప్రభుత్వ భూముల్లో పాగా వేసిన అక్రమార్కుల వివరాలు వారు చేస్తున్న అరాచకాలు రేపటి సూర్య దినపత్రిక చూడండి.

## ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో గోనె శ్రీకాంత్‌కు ఘన సన్మానం





కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) - ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో సింగరేణి విశ్రాంత ఏ.జీ.ఎం, ప్రకృతి ఆశ్రమం గౌరవ ఉపాధ్యక్షులు గోనె శ్రీకాంత్,దయా కుమారి దంపతులను శుక్రవారం ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సభకు అతిథులుగా హాజరైన వక్తలు మాట్లాడుతూ శ్రీకాంత్ శేష జీవితం సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు, రాజ్యాంగ పరిరక్షణకు, పర్యావరణ ప్రకృతి సంరక్షణలకు వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సన్మాన గ్రహీత గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సాధారణ ఉద్యోగిగా ప్రస్థానం ప్రారంభించి, అంచలంచలుగా ఎదిగి, 36 సంవత్సరాలు సంస్థలో పనిచేసి, ఏజీఎంగా కొత్తగూడెంలో రిటైర్మెంట్ పొందడం గర్వకారణంగా ఉందన్నారు. తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యుల అభ్యున్నతితో పాటు, సామాజిక సమస్యలు పరిష్కారం కోసం కొంత సమయాన్ని కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఘనంగా సన్మానించిన ప్రకృతి ఆశ్రమం సభ్యులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆశ్రమం కో ఆర్డినేటర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో అతిథులుగా ఆశ్రమం గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ప్రిన్సిపాల్, డా. బత్తుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, సింగరేణి విశ్రాంత జీఎం, బహుజన ఐక్యవేదిక కన్వీనర్ శనగ వెంకటేశ్వర్లు హాజరు కాగా, డా. జి. కనకరాజు, బుద్దిస్ట్ కొచ్చర్ల కమలా రాణి, కే హెచ్ ప్రసాద్, అంబేద్కర్ రైటిస్ తుంపురు శివ, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, ప్రముఖ సింగర్ మేదర వెంకట ముత్యం, దయాసాగర్, జెట్టి మోహన్, తమ సందేశాలను అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ దంపతులకు మొక్కల ప్రేమికులు చిన్నారులు నైనిక రజ్వా, మహమ్మద్ అఫాన్ లు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. టి. రాయలింగు, రగన్ బాబు, శనగ ప్రభాకర్, శనగ స్వామి, గందూరీ సంజీవరావు, జరీనా బేగం, శోభారాణి, క్రాంతిలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### ఈనెల 7న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి : పిడిఎస్‌యు




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని,ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బి.సాయి అన్నారు. పాల్వంచ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కాలర్షిప్స్ విడుదల చేయాలని కళాశాల ఆవరణం బయటికి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలల గడుస్తున్నా ప్రభుత్వం విద్య రంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఉన్నదన్నారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్ ఇవ్వడంతో అడ్డు అదుపు లేకుండా పోయిన పరిస్థితి ఉన్నదన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు పెంచుతున్న పరిస్థితి ఉన్నప్పటికీ విద్యాశాఖ అధికారులు, స్థానిక అధికారులు ఏమాత్రం పర్యవేక్షణ లేని పరిస్థితి ఉన్నది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను కూడగట్టి ఉద్యమాలకు సిద్ధమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ నాయకులు అఖిల్, రమేష్,నరేష్, నాగశ్రీ, జ్యోతి, మానస తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ మృతి

### సంతాపం తెలిపిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కోనేరు చిన్ని

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)- పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ తండ్రి ప్రముఖ కాంట్రాక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు శుక్రవారం అనారోగ్యంతో మృతుడి చెందారు. పాల్వంచ మండలం గట్టాయిగూడెం లోని వారి స్వగృహంలో వారి భౌతిక కయానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) శనివారం నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో కొత్వాల శ్రీనివాసరావు,అచ్చం నాగరాజు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అంగన్వాడి స్కూల్‌కు కుర్చీల వితరణ



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సామాజిక సేవకులు రూప్లా నాయక్ అన్నారు. శనివారం రూప్లా నాయక్ ఆధ్వర్యంలో శ్రీ వివేక్ జైన్, డైరెక్టర్– ఐటీ ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్,కన్స్ట్రక్షన్ స్పెషాలిటీస్,యూఎస్ఏ వారి ఆర్థిక సహకారంతో పాల్వంచ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లక్ష్మీప్రసన్న సిడిపిఓ చేతులమీదుగా జగన్నాధపురం సెక్టార్ రంగాపురం అంగన్వాడి కేంద్రంలో రూ12 వేల ఆర్థిక సహకారంతో 20 కుర్చీలను అంగన్వాడి కేంద్రానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి దాసు, సెక్టార్ సూపర్వైజర్ అశోకకుమారి, అంగన్వాడీ టీచర్ ఉమాదేవి,ఆయా, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఎల్లో కలర్ సంబరాలు



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** శ్రీచైతన్య పాఠశాల మమిల్లగూడెం బ్రాంచ్ లో ప్రీ–ప్రైమరీ విద్యార్థులతో యెల్లో కలర్ డేను శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. పసుపు రంగు దుస్తుల్లో మెరిసిన పిల్లలు, తరగతి గదులను పసుపు రంగు వస్తువులతో అలంకరించారు.పసుపు రంగు గుర్తింపు, పాటలు, కథలు,కలరింగ్ వర్క్‌షీట్లు లాంటి కార్యక్రమాల్లో పిల్లలు చురుకుగా పాల్గొన్నారు. రంగుల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రీప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి గీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

## రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** సమాజంలో పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డిసిఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని సోముల గూడెం సొసైటీ ధాన్యం కొలుగోలు కేంద్రం వద్ద కొత్వాల తో పాటు సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, పాలకవర్గ సభ్యులు, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన పర్యావరణ కాలుష్యం నివారణ జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, పాలకవర్గ సభ్యులు చౌగాని పాపారావు, మైనే ని వెంకటేశ్వరరావు, భూక్య కిషన్, సీఈవో జి లక్ష్మీనారాయణ, సోముల గూడెం పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్యామ్, మాజీ ఎంపీటీసీ భూక్య శంకర్, గ్రామస్తులు కళారావు, కలకొండ నరసింహారావు, జగదీశ్వర్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచ టౌన్ కాంట్రాక్టర్స్ కాలనీ ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు పైడిపల్లి మురళి, గట్టాయిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కాంట్రాక్టర్ పైడిపల్లి మనోహర్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెల్సుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా శనివారం వారి భౌతికకాయలను సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి సంతాపం తెలిపారు.నివాళు లర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, నాయకులు ఉప్పు శెట్టి రాహుల్, దుగ్గిరాల సుధాకర్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు,శనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు , వల్లెపు యకయ్య బొమ్మెన న సత్యనారాయణ కోమటి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# పాల్వంచలో సమ్మెను విజయవంతం చేయండి

## ఈనెల 7న పాల్వంచలో బైక్ ర్యాలి

## పిలుపునిచ్చిన కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** ఈ నెల 9వ తేదీన జరప తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను పాల్వంచలో విజయవంతం చేయాలని వివిధ కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచ సీ.పీ.ఐ కార్యాలయంలో బండి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 9న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా పాల్వంచ పారిశ్రామిక ప్రాంతంలో సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. 44 లేబర్ కోడ్ లను 4 కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం అందచేయాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, కార్మికుల 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరారు. పాల్వంచ పట్టణంలో ఈనెల 7 వ తేదీన బైక్ ర్యాలి నిర్వహిస్తున్నామని, ఈ బైక్ ర్యాలీలో కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టీ.యూ.సీ నుండి బండి నాగేశ్వరరావు, అన్నారం వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, శ్రీనివాసరావు,నాగేశ్వరరావు, రైతు సంఘం నుండి ముత్యాల విశ్వనాధం, పూర్ణచందర్ రావు, ఐయన్.టీయూసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ జలీల్, పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు. సీఐటీయూ నుండి దొడ్డ రవి కుమార్,టీయూసీఐ నుండి వేల్పుల రమేష్, సీపీఐ ప్రజా సంఘాల నాయకులు నిమ్మల రాంబాబు, వేములపల్లి శ్రీను, చెన్నయ్య, మేక రాంబాబు, అల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# నేడు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**కొత్తగూడెం అర్ సి,సూర్య (మేజర్ న్యూస్ )–** కొత్తగూడెం నియోజకవర్గంలో రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార సఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. తొలుత జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణి,అదేవిధంగా ఎస్ఆర్ టి, మాయబజార్, వనమా కాలనీ, ధన్ బాద్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాలను పంపిణి చేయనున్నారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి మండలంలోని సీతారాంపురం హైలెవెల్ బ్రిడ్జ్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహన్నం పాల్వంచ, ఇల్లందులలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నారు. అలాగే కళ్యాణలక్ష్మి–షాధీముభారక్ లబ్దిదారులకు చెక్కులను పంపిణి చేయనున్నారు.

# ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## గ్రామపంచాయతీలలో ఐఎఫ్‌టియు పోస్టర్స్ ఆవిష్కరణలు



**ఇల్లందు సూర్య(మేజర్ న్యూస్) –** కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు రూ 26వేలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికి ఈనెల 9న కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఇల్లెందు మండల పరిధిలోని సుభాష్ నగర్, బొజ్జాయిగూడెం, బాలాజీనగర్, సుదిమల్ల, ధనియాలపాడు, ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని, కనీసవేతనం నెలకు రూ 26వేలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు రావూరి ఉపేందర్ రావు,తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు రామళ్ల మోహన్ రావు,మండల అధ్యక్ష, కార్యదర్శులు రామిశెట్టి నరసింహారావు, తొగర సామెల్ నాయకులు కారంగుల కిరణ్, సిహెచ్. వెంకటేశ్వర్లు, బానోత్ కిషోర్, టీ.సుమలత, వీరబాబు రంజిత్, రామకృష్ణ, కుంజ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల సాకారమైంది : వెంకటరెడ్డి

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన నడుస్తుందన్న జిల్లా నేత





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాపాలన కొనసాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమం లో వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల ఇళ్లకు భూమి పూజ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం దిగ్విజయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమమని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,మండల వ్యాప్తంగా పేదలకు దశలవారీగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని పేర్కొన్నారు.మండల అధ్యక్షులు మంగిలాల నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అమలు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.ఈ పథకం విజయ వంతం కావడానికి మండల ప్రజలు సహకరించాలని కోరారు. వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ సమయంలోనే ఎన్నికల హామీలను అమలు చేయడం అభినందనీయమన్నారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు అన్ని వసతులతో నాణ్యమైన గృహాలను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం చేపట్టి అమలు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీగా మరోసారి రుజువు చేస్తుందన్నారు. ఇండ్లు మంజూరు కావడం పట్ల లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లువిరుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల హౌసింగ్ ఏఈ గాడ్ విన్, గ్రామపంచాయతీ కార్యదర్శి హారిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోసు రామారావు, అల్లాడి లింగారావు, రాంబాబు, ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే చంపేస్తారా?



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)–** రాజ్యాంగ విరుద్ధంగా జర్నలిస్టులపై, బిఎస్పీ నాయకులపై సిపిఎం నాయకులు భౌతిక దాడులకు పాల్పడడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు అన్నారు. చర్ల మండల కేంద్రంలోని బిఎస్పీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను అడ్డుపెట్టుకొని ఆ ప్రజలకు అరా–కొరా భూమిని అనధికారికంగా తామే పంచిన నాయకులు మిగిలిన భూమిని అన్యాయంగా కాల్ చేశారని, ఇదే విషయాన్ని ప్రశ్నించిన బీఎస్పీ నాయకులపై, కబ్జాల గురించి కథనాలు రాస్తున్న సూర్య దినపత్రిక విలేఖరి బొబ్బిల్లపాటి రవి కిరణ్ పై సిపిఎం నాయకులు అమాయకులైన బహుజన ప్రజలను ఉసిగొల్పి భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని మండిపడ్డారు. సిపిఎం నాయకులకు రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం లేదని ఉంటే భావ ప్రకటన స్వేచ్ఛకు, పత్రికా స్వేచ్ఛకు ఆటంకం కలిగించే విధంగా ప్రవర్తించరని అన్నారు. విలేకరులపై దాడులు, హత్యాయత్నాలు చేసి మిగతా విలేకరులను తమ వార్తలను రాయమనడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. పేద ప్రజల కుటుంబ పార్టీ ఎల్లప్పుడు అండగానే ఉంటుందని స్పష్టం చేశారు. పోరాటాల ముసుగులో ప్రభుత్వ భూములను పేదలకు దక్కకుండా కబ్జా చేసి అమ్ముకుంటున్న వారి పైనే తాము పోరాటాలు చేస్తున్నామని అన్నారు. శుక్రవారం జరిగిన దాడిలో అమాయక ప్రజలకు గాని, నిజాలు నిర్భయంగా రాస్తున్న విలేకరులకు గాని జరగరానిది ఏమైనా జరిగితే సిపిఎం పార్టీ బాధ్యత వహిస్తుందా అని ప్రశ్నించారు. అమాయక ప్రజలను అడ్డం పెట్టుకొని కుటిల రాజకీయాలను చేయడం ఇప్పటికైనా మానుకోవాలని హితవు చెప్పారు. బీఎస్పీ నాయకులపై, సూర్య పత్రిక విలేకరిపై దాడి హత్యాయత్నం చేసిన వారిని, వెనుక ఉండి నడిపించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొండా చరణ్, కొండా కౌశిక్,చెన్నం మోహన్, ప్రవీణ్, రామలక్ష్మణ్, విజయ్,కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుడు తండాలో వైద్య శిబిరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని బొమ్మనపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని బిల్లుడు తండా గ్రామంలో శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్ వాడి కేంద్రంలోని పిల్లలకు ,తల్లులకు సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి లేని రేపటి భారత సమాజం కోరకు తెలంగాణ ప్రభుత్వ వైద్యారోగ్య శాఖ చేస్తున్న ఉచిత స్క్రీనింగ్ పరీక్ష సదుపాయాన్ని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి దేవా కోరారు. ఈ సందర్భంగా తేజవత్ లావణ్య ప్రసాద్ దంపతులకు చెందిన పాపకు అన్నప్రాసన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ హారిక, ఏఎన్ఎం లు కమల, సుజాత, అంగన్వాడీ టీచర్ సరోజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు

## పివైఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు



**అశ్వరావుపేట రూరల్, సూర్య(మేజర్ న్యూస్) –** యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి విముక్తి కావాలని పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు పేర్కొన్నారు. శనివారం అశ్వరావుపేట మండలం దురదపాడు గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం పాల్వంచ డివిజన్ జనరల్ కౌన్సిలింగ్ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బుచ్చిరాజు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను బానిసలు చేస్తున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. దేశంలో కోట్లాదిమంది యువకులు,ఉపాధి లేక రోడ్లపై నిరాశలై తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు. పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు నాలుగు వేలు భృతి చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని,ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా, ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు. కనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పాలన రెండేళ్లు పూర్తి కావస్తున్న ఇకనైనా ప్రభుత్వం మేల్కొని, నాటికి నిరుద్యోగ భృతి పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి నువ భాస్కర్ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మత విద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు .యువత ఉద్యోగాలు లేక జూదానికి, మత్తు పానీయులకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, నిత్యావసరకులధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారని, పాలకులు అనుసరిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సభా కార్యక్రమాన్ని కాకా వెంకటేష్,కుంజా అర్జున్,సున్నం జగన్ అధ్యక్షత నిర్వహించగా సంఘ జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సంఘ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పద్దం లక్ష్మణ్ రావు, బాడిష లక్ష్మణరావులను ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారి సున్నం జగన్ కమిటీ సభ్యులుగా కుంజ అర్జున్ ఈసం అశోక్ కారం మల్లేష్ ఊకే మహేష్ ఒరుగంటి శీను లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సభలో యువతరాన్ని ఉద్దేశించి పి ఓడబ్ల్యు జిల్లా నాయకురాలు భూలక్ష్మి,రైతు సంఘ మండల అధ్యక్షులు పండ ముత్యాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి ప్రగతిశీల యువజన సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సహకార దినోత్సవం





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజలు ముఖ్యంగా రైతులు చేయి చేయి కలిపి సమిష్టిగా ముందడుగు వేస్తేనే ప్రయోజనాలు పొంది అభివృద్ధి సాధించగలుగుతారని పిఏసిఎస్ బేతంపూడి చైర్మన్ లక్కినేని సురేందర్రావు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయ ఆవరణలో శనివారం మొక్కలను నాటారు. అనంతరం ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్గా ఎన్నుకోబడిన బోడమంగిలాల్ని శాలువాతో సత్కరించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ గుడిపూడి కృష్ణార్జునరావ్, లక్కినేని శ్యాంబాబు, సెక్రటరీ పొన్నోజు ప్రేమచారి, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాపై రైతులకు అవగాహన



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని బేతంపూడి లో ఇల్లందు నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ బోడ. మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో నానో యూరియ ఆవశ్యకత గురించి రైతులకు సైనివారం వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. బేతంపూడి గ్రామానికి చెందిన సింగబోయిన రమేష్, పంటలో నానో యూరియా పిచికారి ప్రదర్శన చేయించారు.నానో యూరియా పిచికారి చేయడం వలన, పూర్తి స్థాయి వినియోగం ఖరుగుతుందని రైతులకు తెలిపారు.బచ్చల కూరి అశోక్ కుచేపల పంపకం ,నీటికుంట వీలిన లాభాలు గురించి తెలిపారు.మునగ మొక్కల పెంపకం గురించి,తోటలో పలు సలహాలు,సూచనలు చేశామన్నారు.ఈ సందర్భనలో వ్యవసాయఅధికారి అన్నపూర్ణ, ఎఇఒ .ఎన్ .శాంత, సతీష్ రైతులు పాల్గోన్నారు.

# ఈ నెల 9న సమ్మెకు సన్నద్ధం కావాలి

## సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్



హైర్ బస్ ఓనర్స్‌కు సమ్మె నోటీసులు ఇచ్చిన హైర్ బస్ సీఐటీయూ కార్మికులు

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** కేంద్ర ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమైన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, ఇరవై తొమ్మిది కార్మిక చట్టాల అమలుకు సమరశీల పోరాటాలు తప్పవని, దానిలో భాగంగానే జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కి కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పేర్కొన్నారు.శనివారం ఎయిర్బస్ యూనియన్ ఆధ్వర్యంలో ఓనర్లకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి,కార్మిక భద్రతకు, సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకు న్నారన్నారు. కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం మూజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారన్నారు.కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి,వారి ఆదాయాలను మరింత రెట్టింపు ఛేయడానికి,కార్మిక వర్గం ముల్లులు పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందన్నారు. ఇప్పటికే దేశం లోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రుడుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏదాది పాలను పూర్తైనా సందర్భం లో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారన్నారు.కాంగ్రెసు పాలిత కర్ణాటక,రాజస్థాన్ లలో నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు రంగం సిద్ధమ్ చేశారన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా,కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు ఈనెల 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ని జిల్లా అన్ని రంగాల్లో అత్యంత జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు వైవి రామారావు హెయిర్ బస్ యూనియన్ కార్యదర్శి కత్తి నరసింహ పాల్గొన్నారు.

# నేడు అమ్మవారికి 1008 బిందెల నీటితో జలాభిషేకం



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని కేశవపురం– జగన్నాథపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మ గుడి)లో తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఆదివారం ఉదయం 9 గంటలకు అమ్మవారికి పంచామృతాభిషేకం, 1008 బిందెల నీటితో జలాభిషేక కార్యక్రమములు అత్యంత వైభవంగా నిర్వహించ బడునని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఇరు గ్రామాలు, పరిసర గ్రామాల మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా పాలకమండలి వారు కోరుచున్నారు.

# ఖాన్ ఖాన్ పేటలో ఘోరం

**- లెట్రిన్ డైరెక్ట్ గా డ్రైనేజీలోకి.**

**-ఎవరేమైతే నాకేంటి అంటున్న కోటేశ్వరరావు.**

**కల్లూరు జులై05(సూర్య న్యూస్):**
మండల పరిధిలోగల ఖాన్ ఖాన్ పేట గ్రామంలో కెనరా బ్యాంక్ సిబ్బంది కోటేశ్వరరావు గత ఐదు సంవత్సరాల నుంచి లెట్రిన్ పిట్టు బావి నుంచి డైరెక్టా పి వి సి పైపులు ద్వారా డ్రైనేజీలోకి కలుపుతున్న వైనం. గత వర్షాలకు కెనరా బ్యాంక్ సిబ్బంది అయినా కోటేశ్వరావు స్వగృహమునందు దుర్వాసన వస్తుండటంతో పరిశీలించగా అతని గృహము నుంచి డ్రైనేజీలోకి పివిసి పైపులు గమనించిన స్థానికులు ఇదే మన అడుగగా నాకు రాజకీయ అండ ఉన్నది నేను ఏమైనా చేస్తాను నేను వారి దగ్గరికి వెళ్తా వీరి దగ్గరికి వెళ్తా అని నిర్లక్ష్యంపు సమాధానంతో అడిగిన వారిని బెదిరిస్తూ నేనొక బ్యాంకు ఎంప్లాయ్ ని నన్ను ఎవరు ఏమీ చేయలేరు. మీ సంగతి చూస్తా మీ అంతు చూస్తా అని స్థానికులను బెదిరిస్తూ నేను



ఇంతే చేస్తా అని నా మీద ఎవరైనా కంప్లైంట్ ఇస్తే వారి సంగతి చూస్తా అని దరిజనంగా మాట్లాడుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. అసలే వర్షాకాలం సీజన్ వ్యాధులు వ్యాపిస్తున్న సమయంలో తన స్వార్థం కోసం తన స్వలాభం కోసం లెట్రిన్ పిట్ బావి నిండితే దాని తోడించడానికి ఖర్చు అవుతుందనే దురుద్దేశంతో చుట్టు పక్కల ప్రజలకు ఎలాంటి రోగాలు వస్తే నాకేంటి నాకు డబ్బులు మిగలాలి అనే స్వార్ధముతో లెట్రిన్ ను డైరెక్ట్ గా డ్రైనేజీలోకి గుట్టు చప్పుడు కాకుండా గత ఐదు సంవత్సరాల నుంచి పంపిస్తున్న ఎవరికి



అనుమానం రాకుండా గోప్యంగా ఉంచుతున్నాడు చుట్టుపక్కల వారు పలు మార్లు పలు విధాలుగా తెలియజేయగా ఎవరిని లెక్కచేయకుండా మొండి వైఖరితో ప్రజల ప్రాణాల తో ఆడుకుంటున్న కెనరా బ్యాంక్ లో ఉన్నతమైన పదవిలో ఉన్న ఉద్యోగం. పంచాయతీ అధికారుల వివరణ కల్లూరు పంచాయతీ అధికారులకు చరవాణి ద్వారా వివరణ కోరగా మా సిబ్బందిని పంపించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత ప్రజలకు హాని కలగకుండా చేసి,ఈ పని చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

## కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన పోట్రు ప్రవీణ్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 5 :**
విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ విచ్చేసిన బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ని తెలంగాణ భవన్ లో కలిసి తిరుమల ప్రసాదం అందించిన తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వీరయ్య ప్రధాన అనుచరులు అయినటువంటి సత్తుపల్లి బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు,పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ (అధినేత) చైర్మన్ పోట్రు ప్రవీణ్ .ఈ సందర్భంగా కె టి ఆర్ ప్రవీణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రవీణ్ వెంట టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జీళ్ళచెరువులో ఘనంగా పీర్ల పండుగ



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో మోహరం ఉత్సవాల్లో భాగంగా పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఉదయం ఊరంతా పీరీలతో ఊరేగింపు నిర్వహించగా రాత్రి పీరీల కొట్టం వద్ద ఏర్పాటు చేసిన గుండం చుట్టు ప్రదక్షిణలు చేశారు. మహిళలు, చిన్నారులు, పెద్దలు గుండం చుట్టు తిరుగుతూ ఉత్సవాన్ని సంబురంగా జరుపుకున్నారు. యువకులు ఈలలతో, కేకలతో డ్యాన్సులు చేస్తూ సందడి చేశారు. కులమతాలకు అతీతంగా ప్రజలు హాజరై సందడి చేశారు. టపాసులు కాల్చుతు సంబరాలు చేసుకున్నారు. మోహరం పండుగ నిర్వాహుకులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేశారు.

## కేటీఆర్‌ను శాలువాతో సత్కరించిన కల్లూరు వాసి రాచప్రోలు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 5 :**



తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన శుభ సందర్భంలో సత్తుపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన రాచప్రోలు రాజేష్ కేటీఆర్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు శనివారం సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సూచనల మేరకు హైదరాబాదులోని కేటీఆర్ నివాసంలో స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తమ సత్తాను చాటుతుందని మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీ జైకేతనం ఎగురువేస్తుందని అందుకు మండలంలోని యువకులంతా ముందడుగులో ఉన్నారని అంబేద్కర్ నగర్ లోని వాళ్లు సమస్యల గురించి వివరించారు తొలిసారిగా అంబేద్కర్ నగర్ నుండి హైదరాబాదులోని బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు ను కలసి అట్టి అంశాలపై చర్చించిన తొలి వ్యక్తిగా యువతగా వాళ్ళ అంశాలను చర్చించడం ఎంతో అభినందనీయమని పలువురు కల్లూరు అంబేద్కర్ నగర్ వాసులు అభినందించారు.

## శరీర గోస - శరీర ఘోష- శరణు ఘోష



పి. డాక్టర్. నాగరాజు
మెడికల్ యోగా తెరిపిస్ట్. వెల్ నెస్ కోచ్
ఫౌండర్ అండ్ డైరెక్టర్ ప్రామాణిక యోగ మరియు వెల్ నెస్

ప్రాణావాయువు పుష్కళంగా ఉన్న శరీరం స్వామి శరణు కోసం శ్రమిస్తుంది. ప్రాణవాయువు లోపించిన శరీరం శాల్య దిశగా అడుగులు వేస్తుంది. అంటే ప్రాణాయామ విలువ చెప్పే సూచి ఇది. ప్రాణాయామం అనేది మానసిక మరియు శారీరక క్రమశిక్షణల మధ్య లింక్. చర్య భౌతిక అంశం అయితేబీ ప్రభావం మనస్సును ప్రశాంతంగా, స్పష్టంగా మరియు స్థిరంగా ఉంచుతుంది.

**ప్రాణస్యేదం వశే సర్వం త్రిదివే యత్రృతిష్ఠితమ్ ?**
**మాతేవ పుత్రన్రక్షస్వ శ్రీశ్చ జ్ఞానం చ విధేహి న ఇతి**
**-ప్రశ్న ఉపనిషద్**

శరీర గోస కు శరీర ఘోష కు వారధి ప్రాణ శక్తి, శక్తికి పునాది భక్తి, యోగ సాధన ను భక్తి తో శరీర గోసను శరీర ఘోష గా మారుస్తుంది.నీరు లేని పంట పొలం భీడు భూమి గా మారుతుంది, అలానే శితలికరణ లేని శరీరం క్షిణత దశ కు చెరుతుంది. ప్రాణాయామ ద్వార శరీరం ఎప్పుడు ఆశీతలికరణ గా మారదు, అంతిమంగా శరీర నికి, మెదడుకు కావలిసినంత ప్రాణవాయువు పుష్కళంగా అందుతుంది .ప్రాణవాయువు ఉన్న శరీరం దేవాలయం లాంటిది లేని శరీరం స్మశానం లాంటిది, రెండు మన చేతుల్లోనే ఉన్నవి సాధన ద్వార శరీరాన్ని నిర్మించుకొని దేవాలయం కడతావో శారీరకంగా భోగాన్ని అనుభవిస్తూ స్వయం స్మశానం నిర్మించుకుంటావ? శరీరానికి ప్రాణాయామం తో ప్రాణ వాయువునిస్తూ సుగంధం అనే గాంధాన్ని అదండి లేని చో అధి దుర్గంధం వెదజల్లి నిన్న కురుపి గా మారుస్తుంది.సాధన ద్వార జాటరాగ్ని రగిలించు కొని వెలిగించు కుంటావో లేదా నీస్ సాధన ద్వార ఆ అగ్ని లో దహనం అవుతావో తేల్చుకో. గర్భ గుడి లో దేవుడు ఉన్నాడో లెడో కానీ మన శరీరం లో జీవుడు అనే దైవం కొలువైన్నాడు, నిత్యం దానికి సాధన అనే ఆయుద్ధం వాడి నిన్ను నువ్వు గెలుచుకో.

## పుచ్చకాయల వీరభద్రంకు పలువురు పరామర్శ!

**కామేపల్లి సూర్య**

**మేజర్ న్యూస్**



ఓబీసీ జిల్లా అధ్యక్షుడు, కామేపల్లి పీఏసీఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం తల్లి అచ్చుమ్మ ఇటీవల మృతి చెందగా శనివారంతాళ్ల గూడెంలో వారి నివాసంలో అఖిల భారత యాదవ మహాసభ మేకల మల్లీ బాబు యాదవ్ .చిత్తారు సింహాద్రి యాదవ్. దుబ్బాకల శ్రీనివాస్ యాదవ్. తెల్లబోయిన రమణ యాదవ్. తోడేటి లింగరాజు. ఇమ్మడి తిరుపతిరావు. డేగల ఉపేందర్. తదితరులు సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసా దరావు. కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య. మహిళా నాయకురాలు డి అనురాధ. అజ్మీర సుశీల బాయ్. మాజీ ఎంపీపీ మాలోతు శరీరం నాయక్. బానోత్ నరసింహ నాయక్. మద్దినేని రమేష్ చౌదరి. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు దొడ్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన :తాసిల్దార్ శ్రీనివాసరావు

**వైరా సూర్య మేలే న్యూస్ ః-**



వైరా మండలం లింగన్నపాలెం గ్రామంలో ఇండ్ల మధ్య నిల్వచేసిన ఇసుక కుప్పలను తాసిల్దార్ శ్రీనివాసరావు. పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను స్టోరేజ్ చేసుకున్నామని తెలిపిన ఇందిరమ్మ లబ్ధిదారులు తాసిల్దార్ కు తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులు 200 రూపాయలతో ప్రభుత్వ కూపన్ తీసుకొని ఇసుకను తరలించుకోవాలని తాసిల్దార్ శ్రీనివాస రావు కోరారు గ్రామంలో 21 ఇందిరమ్మ ఇల్లు మంజూరైన యని గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్.ఖాజా మోహినిద్దీన్. ముత్తమాల కృష్ణ ధూళిపాల కిషోర్ కారుమంచిసత్యనారాయణ. చెంగల పరుశురాం. తోటకూరనాగేశ్వరరావుజి కొరకొప్పు ప్రభాకర్ రావు. షేక్. కరీం. షేక్ సైదా. కొరకప్పు చిన్న పుల్లయ్య.శ్రీనివాసరావు కందిపప్పుల రాజశేఖర్ ఉగ్గం కృష్ణ ఇందిరమ్మ కమిటీ సభ్యులుచంగల పరశురాములు.ముత్తామాల కృష్ణ. కారు మంచిజ్యోతి.దూళిపాళ్ళకిషోర్.ఉగ్గంవెంకట్రావమ్మ పాల్గొన్నారు.

# బిఎల్‌బలు బాధ్యతగా వ్యవహరించాలి - ఆర్డీవో రాజేందర్

**- బూత్ స్థాయి అధికారులకు శిక్షణ తరగతులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





రాజ్యాంగం పొందుపరిచిన ఎన్నికల చట్ట ప్రకారం ఎన్నికల నియమావళిని బూత్ స్థాయి అధికారులు అనుసరించాలని ఆర్డీవో రాజేందర్ అన్నారు.రాబోవు స్థానిక ఎన్నికలకు అధికారులు సమాయత్తమవు తున్నారు. ఎన్నికల పట్ల నిర్వర్తించవలసిన బాధ్యతలను, నియమ నిబంధనల గురించి బూత్ స్థాయి అధికారులు ( బిఎల్‌ఒ) లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. శనివారం పెనుబల్లి రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఆర్డీవో రాజేందర్ హాజరై అధికారులకు అవగాహన కల్పించారు. పూజిస్తాయి అధికారుల అర్హతలను విధి విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫామ్ 6,7, 8 లను ఎలా ఉపయోగించాలో వివరించారు. బూతు స్థాయిలో ఓటర్ల జాబితాలు పరిశీలించి చేర్పులను, తొలగింపులను 6,7,8, ఫామ్ లను వినియోగించాలని తెలిపారు. అదేవిధంగా మరణించే వారి జాబితాను తొలగించే క్రమంలో సంబందికుల సమాచార పత్రాలను కలిగి ఉండాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల నుండి పై అధికారుల వరకు ఇటువంటి తప్పుడు నివేదికలను పొందుపరిస్తే ఎన్నికల నిర్వహణ చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. పి ఎల్ వోలు భార్యా భర్తలు వేరువేరు చోట్ల ఓటు హక్కు కలిగి ఉంటే ఒకే బూతులో ఓటు హక్కు కలిగే విధంగా చూడాలని సూచించారు. బిఎల్వోలను నియోజకవర్గస్థాయి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియమిస్తారని తెలిపారు. అధికారుల సూచనలను సలహాలను, నియమ నిబంధనలను అనుసరించి బిఎల్‌ఒ లు బాధ్యతలు నిర్వర్తించాలని ఆర్డీవో రాజేందర్ ఆదేశించారు. గతంలో ఎన్నికల బాధ్యతలు నిర్వహించిన బిఎల్‌ఒ వేతనాలు పై అధికారులతో చర్చించి మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సూర్యనారాయణ మూర్తి, ఆర్ఐ భాస్కర్, ఇతర రిటర్నింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తేళ్ల కుటుంబాన్ని పరామర్శించిన వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి జూన్5) మండల పరిధిలోని గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ తేళ్ల శ్రీనివాస్,హెూంగార్డు నాగేశ్వరావ్(టి.వి) లను వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ పరామర్శించారు.ఇటీవల వారి తండ్రి తేళ్ల వెంకటేశ్వర్లు మరణించడంతో, కుటుంబ సభ్యులను,మాజీ ఎమ్మెల్యే శనివారం పరామర్శించారు. అంతకుముందు మండల సినియర్ నాయకులు తోటకూరి పిచ్చయ్య నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాస రావు,మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్ నాయకులు భూక్యా రాంకిషోర్,చెరుకూరి వెంకటయ్య, సాయాన్ని తిరుపతయ్యజర్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి - మండల వైద్యశాఖ

## –మోడల్ స్కూల్ హాస్టల్ బాలికలకు అవగాహన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**





పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌లో సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని మండల వైద్య అధికారులు నిర్వహించారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాసాలతో పీహెచ్ సి లంకసాగర్ వైద్య అధికారి డాక్టర్ సి హెచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం టేకులపల్లి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ని సీజనల్ వ్యాధుల నివారణ కోసం ముందస్తు జాగ్రత్తలు చేపట్టారు. హాస్టల్‌లోని అన్ని గదులకు ఏసీఎం 5 శాతం పిచికారీ చేశారు.వాటర్ డ్రైవింగ్ నిర్వహించారు. హాస్టల్లో ఉన్న విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత అండ్ వాష్ టెక్నిక్స్ గురించి క్షుణంగా అవగాహన కల్పించి సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలను వివరించారు.

ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి. లంకసాగర్ హెచ్ఈ ఒ శ్రీనివాస్,ఆరోగ్య పర్యవేక్షకులు బి. నాగేశ్వరరావు, ఆశా వర్కర్ మహాలక్ష్మి, పద్మ, హాస్టల్ వార్డెన్ ఎస్ అరుణ, హాస్టల్ సూపర్వైజర్ సిహెచ్ ఎస్తేరు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ముగిసిన 5 రోజుల అకౌంటింగ్ సర్టిఫికేట్ కోర్సు తరగతులు

**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రపంచంలో అన్ని రంగాలు అకౌంటింగ్ తో ముడిపడియున్నాయని, యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ



తెలిపారు. కళాశాలలోని ఎం.బి.ఎ. మొదటి సంవత్సరం విద్యార్థులకు గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న “ట్యాలీ విత్ జి.యస్.టి.” శిక్షణా తరగతులు శనివారంతో ముగిసాయి. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కంప్యూటర్ సైన్స్ కు దీటుగా అకౌంటింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ట్యాలీ వంటి సాఫ్ట్ వేర్ పై అవగాహన కలిగి ఉండటం ప్రతి మేనేజ్మెంట్ విద్యార్థికి అవసరమని తెలిపారు.తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి సహకారంతో నిర్వహించిన ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు అకౌంట్స్ పై ఆసక్తిని పెంపొందించాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు ట్యాలీ సాఫ్ట్ వేర్ పై ల్యాబ్లో శిక్షణ అందించడం ద్వారా లెడ్జర్స్ ఎంట్రీ, కొత్త కంపెనీల అకౌంట్ల తయారిల పై ప్రాక్టికల్స్ తో అనుభవం సాధించారని తెలిపారు.జి.యస్.టి. వల్ల ఆర్థిక రంగంలో ఎన్నో మార్పులు సంభవించాయని మేనేజ్మెంట్ విద్యార్థులుగా మారిన అకౌంటింగ్ విధానాలపై అవగాహన తప్పని సరి అని, ఇటువంటి శిక్షణలు విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డా.జి. రాజ్ కుమార్ తెలిపారు. చివరి రోజు విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా పరీక్షను నిర్వహించి ఉత్తీర్ణులైన విద్యార్థులకు టాస్క్ ద్వారా సర్టిఫికేట్స్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ట్రైనర్ టి. రామకృష్ణ, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, ఎం.బి.ఏ. విభాగ అధిపతి డా.పి. రామకృష్ణ, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.



# పేద కుటుంబాలకు “శీనన్న ఆత్మీయ భరోసా”



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

పాలేరు శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నిధుల నుండి పాలేరు నియోజకవర్గం చనిపోయిన ప్రతి కుటుంబానికి ఇంటి పెద్ద కొడుకుగా తన వంతు సహాయం అందించాలని ఉద్దేశంతో పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా అనే కార్యక్రమం చేపట్టారు. శనివారం కూసుమంచి మండలంలో చనిపోయిన 13 కుటుంబాలకు పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా 10,000 రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ బీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టె గురవయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ వడిత్య సెట్ రామ్ నాయక్, కూసుమంచి మాజీ ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్, జిల్లా నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల సత్యనారాయణ, రేలా వెంకటరెడ్డి, ప్రభాకర్, దేగల మల్సూర్, బోడ వీరన్న, సంగబత్తుల లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, రమేష్ రెడ్డి, లోకా నాయక్, మీరాబాయి, బెల్లంకొండ కిరణ్, చాట్ల పరశురాం, కూసుమంచి మండల యూత్ సోషల్ మీడియా కన్వీనర్ శేఖర్ రెడ్డి, కో-కన్వీనర్ గోకినపల్లి గోపి, అశోక్ రాంకీ రెడ్డి, సంద్ర వీరభద్రం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మినుము, కందుల విత్తనాలను పంపిణి...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

కూసుమంచి మండలంలోని రైతు వేదికలో శనివారం జాతీయ ఆహార భద్రత, పోషకాహార మిషన్ పథకంలో భాగంగా కందులు, మినుముల చిరు సంచుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందిలో LRG 52 రకాన్ని, మినుము విబిఎన్ 8 రకాన్ని పంపిణీ చేశామని తెలిపారు. ఈ విత్తనాలను తీసుకున్న రైతులు అదే పంటలో వేరే రకంతో కంట్రోల్ ప్లాట్ ను వేసుకొని తద్వారా రెండింటి మధ్య దిగుబడిలో వ్యత్యాసాన్ని, చీడపీడల ఉధృతిని గమనించాలని సూచించారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద వరిలో బి పి టి 5204 రకాన్ని సబ్సిడీతో రైతులకు అందజేశారు. అనంతరం రైతులకు అపరాల సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు వాణి, రాధ, సీతారాం రెడ్డి, ఉమా నగేష్, టెక్నికల్ ఏవో అరుణ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి ,కూసుమంచి, నేలకొండపల్లి మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.



# రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తులపై నివేదిక అందించాలి**

**-రెసిడెన్షియల్ విద్యా సంస్థల నుంచి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి**

**-ఖమ్మం నగరంలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రెసిడెన్షియల్ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరం దానవాయిగూడెంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (బాలికలు), కోయచిలక క్రాస్ రోడ్ లోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ గురుకులం లో కోటి యాభై లక్షల రూపాయలతో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. ప్రహారీ గోడ నిర్మాణం, గురుకులంలోని వాటర్ ట్యాంక్ కు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను అందించి నీటి సమస్య రాకుండా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.గురుకులంలోని డార్మెంటరీ, టాయిలెట్ బ్లాక్స్ పరిశీలించిన కలెక్టర్, విద్యార్థుల నమోదు వివరాలను అడిగి తెలుసు కున్నారు. గురుకులంలో చేపట్టాల్సిన మైనర్ మరమ్మత్తు పనులపై నివేదిక అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైనింగ్ హాల్ లో టేబుల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. క్రొత్త బస్టాండ్ వద్ద నున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల (బాలికలు)లో 10 లక్షల రూపాయలతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా అదనంగా రెండు డార్మెంటరీ బ్లాక్ ల ఏర్పాటు, పై అంతస్తులో మరో ఆరు రూమ్ లను నిర్మించేందుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యా సంస్థలో చదువుకొని ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు సాధిస్తున్నారని, మన జిల్లా నుంచి కూడా గొప్ప ఫలితాలు సాధించేలా విద్యార్థులను మోటివేట్ చేయాలని అన్నారు. అనంతరం కోయచలక క్రాస్ రోడ్డు వద్ద గలమైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులకు ప్రతి రోజూ కొంత సమయం చదువుకొనే విధంగా, కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. మనం బాగా చదువుకుంటే చాలా అవకాశాలు మనకు ఎదురు చూస్తాయని, ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.మైనార్టీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల వద్ద ఉన్న కోతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం పాఠశాలలో అవసరమైన గ్రిల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మహాత్మా జ్యోతి బా పూలే విద్యా సంస్థ వద్ద స్ట్రీట్ లైట్ సమస్య, త్రాగునీటి సరఫరా సమస్యలు పరిష్కారం చేయాలని, టాయిలెట్ బాక్స్ మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ కమ్యూనిటీ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ జోనల్ అధికారి స్వరూపా రాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, ప్రిన్సిపాళ్లు విజయదుర్గా, శైలజ, రాజ్యలక్ష్మి, ఆర్ఎల్సి అరుణకుమారి, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థుల పరిపూర్ణ మానసిక వికాసానికి - బేబీమూన్ హ్యాపీనెస్ క్లాసెస్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

స్థానం: బేబీమూన్ హై స్కూల్, ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రంనో బ్యాగ్ డే సందర్భంగా, బేబీమూన్ హై స్కూల్ "హ్యాపీనెస్ క్లాసెస్"?ప్రపంచంలో ప్రతీ రంగానికీ ఒక ప్రత్యేక సబ్జెక్టు ఉంది. కానీ.. పరిపూర్ణంగా జీవించడం ఎలాగో చెప్పే పాఠమే లేదు. 'ముందు చదువుకో.. ఆ తర్వాత జీవితమే అన్నీ నేర్పిస్తుంద'ంటారు. చదువు, ఉద్యోగం.. ఇలా కాలం గడిచిపోతుంది. నేర్చుకునేలోపు కళ్ల ముందే జీవితం కర్పూరంలా కరిగిపోత౦ంది. ఆఖరికి ఆస్తుల్ని కూడగట్టినా... ఆనందాన్ని సంపాదించలేదన్న ఆవేదన మిగులుతుంది. అందుకే.. 'ఆనందంగా జీవించడం' ఎలాగో ముందే నేర్చుకుంటే.. పాఠశాల తరగతి గదుల్లోనే అందరితో కలిసి ఆ హ్యాపీనెస్ పాఠాల్ని వింటే.. ఎంత అద్భుతమో కదా!. బేబీమూన్ విద్యా సంస్థకు వచ్చిన ఆ సరికొత్త ఆలోచనే 'హ్యాపీనెస్ క్లాస్'. ఈరోజు తరగతి గదుల్లో విద్యార్థులు అంతర్లీనంగా దాగి ఉన్న అనేక అంశాలను ఉదాహరణకు.. కథలు, ఆటపాటలు, సంభాషణలు, గ్రూప్ డిస్కషన్స్ మరియు భావ వ్యక్తీకరణలను ఎలాంటి బెరుకు లేకుండా పిల్లలు ప్రదర్శించిన తీరు ఉపాధ్యాయులు మరియు యాజమాన్యాన్ని ఆశ్చర్యపరిచింది. నిత్యం పరీక్షలు, ర్యాంకులు, మార్కులు అంటూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తరుముతూ, ఆందోళనకు గురి చేస్తున్నటువంటి నేటి విద్యా విధానానికి భిన్నంగా ప్రతి నెల రెండు రోజులు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిం చాలని సంకల్పించారు. చిన్నప్పటి నుంచే ఆనందంగా, హాయిగా ఆడుతూ పాడుతూ చదువుకుంటే పరిపూర్ణ, మానసిక వికాసంతో దృఢమైన వ్యక్తిత్వం గల పౌరులుగా ఎదుకుతారని విద్యావేత్తల అభిప్రాయం.మనిషికి చదువు ఎందుకు ర్యాంకుల సాధనకా లేదా ఉద్యోగాల కోసమా? ఒక్కమాటలో చెప్పాలంటే బ్రతకాడానికా, జీవించడానికా ఈ క్లిష్టమైన ప్రశ్నకు ఎవరి సమాధానం వారికి ఉంటుంది. ఈరోజు మా పాఠశాలలో విద్యార్థులు ముఖాలో చిరునవ్వు చూచినప్పుడు ఉపాధ్యాయుల్లో ఆనందం వెల్లివిరిసింది. వినూత్నంగా బేబీమూన్ విద్యా సంస్థలో లిహ్యాపీ క్లాసెస్ (నో బ్యాగ్ డే)లినుఅనే ఉత్సాహభరితమైన మరియు ఆనందకరమైన కార్యక్రమాన్ని




నిర్వహించింది, ఇది సరదాతో కూడిన పాఠ్యేతర మరియు సహ-పాఠ్య కార్యకలాపాల ద్వారా అభ్యాసాన్ని జీవం పోయడానికి రూపొందించబడింది. ఈ సెషన్‌లు ప్లేవే పద్ధతి ద్వారా నిర్వహించబడ్డాయి, ఇది సమగ్ర అభివృద్ధి మరియు అర్థవంతమైన భావుకతను ప్రోత్సహించే, ఒత్తిడి లేని అనుభవాన్ని అందిస్తుంది. ఈ రోజు వివిధ రకాల ఇండోర్ మరియు అవుట్‌డోర్ ఆటలతో పాటు సృజనాత్మకత, జట్టుకృషి మరియు భావోద్వేగ శ్రేయస్సును పెంపొందించే ఆచరణాత్మక కార్యక్రమం. ప్రాథమిక విభాగాలలో p సృజనాత్మక వ్యక్తీకరణ మరియు ఆనందకరమైన ప్లే వే తరహా కార్యకలాపాల వంటి ఆకర్షణీయమైన కార్యక్రమాలలో పాల్గొన్నారు. హైస్కూల్ విభాగాలు వ్యక్తిగత పెరుగుదల మరియు స్థితిస్థాపకతపై దృష్టి సారించే మైండ్‌ఫుల్ లైఫ్ స్కిల్స్ వర్క్‌షాప్‌లు మరియు ఇంటరాక్టివ్ రోల్ ప్లేలను ఆస్వాదించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథి కరస్పాండెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్, ఇన్‌చార్జ్ కేసా కళ్యాణి, ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విభాగాల నుండి ఉపాధ్యాయులు మరియు ఉత్సాహభరితమైన విద్యార్థులు పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి కేసా వీరన్న ఒక లోతైన సందేశాన్ని పంచుకున్నారు. " ఈ విద్యా సంవత్సరం, 2025-26, బేబీమూన్ విద్యా సంస్థలకు ఒక కొత్త ప్రయాణాన్ని సూచిస్తుంది, అత్యాధునిక పురోగతితో అభ్యాసాన్ని మారుస్తుంది. మానసిక పరిపక్వత కోసం హ్యాపీనెస్ క్లాసుల నిర్వహించామని, స్మార్ట్ క్లాసెస్, పూర్తిగా అమర్చబడిన %ూ.జ%. ప్రీ ప్రైమరీ తరగతి గదులు, IIT, సైన్స్&గణితం, అబాకస్, ఒలింపియాడ్ మరియు NEET తరహా ఫౌండేషన్ క్లాసెస్ లను విద్యార్థులకు బేబీమూన్ అందిస్తుందని తెలిపారు.?ఈ పరివర్తన కార్యక్రమాలు ప్రతిభను పెంపొందించడం, ఆనందకరమైన అభ్యాసాన్ని ప్రేరేపించడం మరియు విద్యార్థులను సంతృప్తికరమైన భవిష్యత్తు కోసం సిద్ధం చేయడంలో సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. నిజంగా, ఈ సంవత్సరం ఖమ్మం విద్యా రంగంలో ఒక చిరస్మరణీయ మైలురాయిగా బేబీమూన్‌నిలుస్తుందని ఉద్ఘాటించారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళఇవ్వాలి

**వైరా సూర్య మేజర్ న్యూస్:ు**

వైరా మున్సిపాలిటీ రెండో వార్డులో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు నిరుపేదలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఇండ్లు లేని నిరుపేద లు మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ రెండో వార్డులో గత రెండు దశాబ్దాలుగా ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు పూరి పాకలు రేకుల షెడ్లలోనే నివసిస్తూ ఇబ్బందులు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేసిన ఇండ్లు ఉన్న అనర్హులకి ఇండ్లు మంజూరు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు మొదటి లిస్టులో తమ పేర్లు ప్రకటించి పట్టాలు ఇచ్చే సమయానికి తమ పేర్లు తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకొని ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు మంజుల వెంకటరమణ బి రజిని అశ్విని ఉష మల్లేశ్వరి పాల్గొన్నారు.



# దేశాన్ని విభిన్నం చేయడమే ప్రధాని నరేంద్రమోదీ అజెండా

## -మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశ పౌరులు ఏకమై ఉద్యమించాలి

## -ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రి,ధర్మేంద్ర పిలుపు






**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండల కేంద్రంలోని ఆర్ కె ఫంక్షన్ హాల్ లో శనివారం అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)రెండవ మహాసభలను నిర్వహించారు.ఈ మహాసభలకు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా అధ్యక్షత వహించారు. జిల్లా మహాసభలో ఏఐవైఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు షేక్ వలివుల్లా ఖాద్రి,కల్లూరి ధర్మేంద్ర పాల్గొన్నారు.కార్యక్రమంలో నాయకులు ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు.అనంతరం మాట్లాడుతూ భారతదేశంలో బిజెపి,ఆర్ఎస్ఎస్ లు ప్రజల మధ్య విభేదాలు,విద్వేషాలు సృష్టించి విభిన్నం చేయాలని చూస్తున్నా యని పేర్కొన్నారు.భారతదేశంలో పౌరులు నివసించాలంటే ఆర్ఎస్ఎస్ అనుమతి అవసరం అనేలా నీచ రాజకీ యాలకు ఆజ్యం పోస్తున్న మోడీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశ పౌరులంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారని,మోదీ మూడు దాఫాలుగా అధికారంలోకి వచ్చినా నేటికి ఆ హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు.మోడీ ఉద్యోగాలు ఇస్తే సంవత్సరానికి 2 కోట్ల లెక్కన నేటికి 12సంవత్సరాల కాలంలో 24కోట్ల ఉద్యోగాలు భర్తీ కావాలని, కానీ దేశ యువతకు మోడీ ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని పేర్కొన్నారు. బిజెపి పార్టీ నాయకుల మాటలన్నీ నీటి మూటలేనని ఎద్దేవా చేశారు.మోడీ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని బలవంతంగా దేశ ప్రజలపై వృత్తాలని చూస్తున్నారని, మత ఉన్మాదంతో కాషాయ విష బీజాలను విద్యార్థులు,యువత మెదడు లో చొప్పించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ప్రోత్సహించేందుకే ఈ మధ్యకాలంలో చరిత్రను వక్రీకరించె సినిమాలు తీస్తున్నారని, ఇవి సమాజానికి హానికరమని దేశ ప్రజలు చరిత్రను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. మోదీ అనేక వేదికలపై యువత తనను అనుకరించాలని ప్రసంగిస్తున్నారని, యువత మోదీలా మారాలంటే దేశ సమైక్యతను దెబ్బతీసే విధానాలను అనుసరించి మత ఉన్మాద రాజకీ యాలను ప్రోత్స హించడమేనని తెలిపారు.

మోడీ విధానాలను దేశ యువత అంగీకరించ చడానికి సిద్ధంగా లేరని ఉద్ఘాటించారు.ఏఐవైఎఫ్ యువతను మంచి సమాజం వైపు సన్నద్ధం చేయడానికి కృషి చేస్తున్నదని,భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజాస్వామ్యయుతంగా అమలు కొరకు పోరాటాలను ఉధృతం చేస్తామని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు వలివుల్లా ఖాద్రి,కల్లూరి ధర్మేంద్ర పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ననబల రామకృష్ణ, ఏఐవైఎఫ్ నాయకులు చాంద్ పాషా, ఎనుముల సాయి, ఖయ్యూం,ఎస్ కె ఫహీం, యు హరీష్, సతీష్,సురేంద్ర పాల్, జాకీర్,చంద్రగిరి గిరిప్రసాద్, రణధీర్, వెంకటేష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

## -ఎంఈఓ ఉండేటి ఆనంద్ కుమార్..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** పర్యావరణ పరిరక్షణ కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. అత్యధికంగా విత్తనాలు సేకరించిన ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ అక్షేషను శనివారం ఎంఈఓ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనలతో మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాల విద్యార్థులతో పలు రకాల విత్తనాల సేకరణ కార్యక్రమాన్నినిర్వహించామన్నారు. చింత, కుంకుడు, తునికి, తావి, మేడి, నల్లమద్ది, మామిడి, మారేడు, టేకు, పనస, గానుగ, అశోక, బాదం, ఈత, తాటి, రకానికి చెందిన విత్తనాలను సేకరించాలని, ఆ విత్తనాలను కొనుగోలు చేయకుండా సహజ సిద్ధంగా దొరికే వాటిని సేకరించాలని తెలిపారు. అత్యధికంగా కాంప్లెక్స్ పరిధి పాఠశాలకు రూ 1000, మండల పరిధిలో పాఠశాలకు రూ 5వేలు , జిల్లా స్థాయిలో ప్రథమ పాఠశాలకు రూ 50వేలు బహుమతిగా అందజేస్తారన్నారు ఈ సేకరణలో ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న షేక్ అక్షేష సుమారు 45 కేజీల పలు విత్తనాలను సేకరించింది. అన్నపురెడ్డిపల్లి కాంప్లెక్స్ పరిధిలోని అబ్బుగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాల 29 కేజీలు ఎర్రగుంట కాంప్లెక్స్ పరిధిలో ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 131 కేజీలు విత్తనాలు సేకరించారు మండలంలో అత్యధికంగా విత్తనాలు సేకరించిన ఎర్రగుంట జిల్లా పాఠశాల విద్యార్థిని షేక్ అక్షేష ను అభినందించి రూ 500 లను ప్రత్యేక బహుమతిగా అందచేశారు. అటవీ అభివృద్ధి, పాఠశాల పచ్చదనం కొరకు ఈ విత్తనాలు సేకరించామని, జులై ఆగస్టు నెలలో సమీప అడివిలో విద్యార్థుల చేత విత్తనాలు జల్లె కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. జీవ మనగాడకు మొక్కలు ఎంతో అవసరం అని, ప్రతి ఒక్కరూ ఇంటి ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల శాఖ సిబ్బంది, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని- విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## పీఎం జెజెబివై , పీఎం ఎస్ బివై ఇన్సూరెన్స్ స్కీంలపై అవగాహన కార్యక్రమం



**అశ్వారావుపేటరూరల్, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామ పంచాయతీ రైతువేదిక వద్ద ఐటీడీఏ వారి సహకారంతో అశ్వారావుపేట ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఏపీఎం వెంకటేశ్వరరావు, సీసీ సత్యనారాయణ, గ్రామ సెక్రటరీ కార్తీక్, బ్యాంకు మిత్ర వెంకట మహాలక్ష్మి ఆధ్వర్యంలో పీఎం జెజెబివై , పీఎం ఎస్ బివై ఇన్సూరెన్స్ స్కీంలపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎం జెజెబివై )..18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు ఉన్న వ్యక్తులు అర్హులని,ఒక సంవత్సరం కాలం ప్రీమియం 436 రూపాయలు ఉంటుందని, ఏదైనా కారణం చేత మరణించిన వ్యక్తుల కుటుంబాలకు రూ 2 లక్షల జీవిత బీమా ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (పీఎం ఎస్ బివై )..18-70 సంవత్సరాల మధ్య వయస్సున్న వ్యక్తులు అర్హులని,ఒక సంవత్సరం కాలం ప్రీమియం రూ 20 లు ఉంటుందని ప్రమాదవశాత్తు మరణం లేదా వైకల్యం సంభవించినప్పుడు బీమా చేసిన వ్యక్తికి లేదా అతని కుటుంబానికి రూ 2 లక్షలు, పాక్షిక వైకల్యానికి రూ 1 లక్ష ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## దూదేకుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా బడే సాహెబ్



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్** ఖమ్మం స్థానిక దూదేకుల సంఘ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కోర్ కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుత ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ఉన్న షేక్ బడే సాహెబ్ ను కోర్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిముఖ్యంగా దూదేకుల సంఘం బలోపేతంలో దివంగత మహానేత ఫకీర్ సాహెబ్ సేవలు మరియు గాలిబ్ సాహెబ్ సేవలు మరువలేనివని వారి ఆశయ సాధనకు అనుగుణంగా బడే సాహెబ్ పనిచేయాలని సభాధ్యక్షులుగా వ్యవహరించిన షేక్ సలీం కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ పుల్లా సాహెబ్ ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు దూదేకుల సంఘ ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ లతీఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా గోపాలపురం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్ కలాం రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్ కైకొండాయిగూడెం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉద్దండు సయ్యద్ జిల్లా నాయకులు రియల్ ఎస్టేట్ అన్వర్ పాషా షేక్ సుల్తాన్ తదితరులు హాజరవ్వడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన షేక్ బడే సాహెబ్ మాట్లాడుతూ సంఘ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వారు తెలిపారు

## శ్రీచైతన్య పాఠశాల, మామిళ్లగూడెం

## మామిళ్లగూడెం ఈ- 'ఎల్లో 'కలర్ సంబరాలు



**మమిల్లగూడెం, సూర్య మేజర్ న్యూస్ జూలై 5:** శ్రీచైతన్య పాఠశాల మమిల్లగూడెం బ్రాంచ్ లో ప్రీ-ప్రైమరీ విద్యార్థులతో 'ఎల్లో ' కలర్ డే ఉత్సాహంగా నిర్వహించారు. పసుపు రంగు దుస్తుల్లో మెరిసిన పిల్లలు, తరగతి గదులను పసుపు రంగు వస్తువులతో అలంకరించారు. పసుపు రంగు గుర్తింపు, పాటలు, కథలు, కలరింగ్ వర్క్‌షీట్లు లాంటి కార్యక్రమాల్లో పిల్లలు చురుకుగా పాల్గొన్నారు. రంగుల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ గౌతమి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి గీత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బీకాంలో ఆర్జేసి విద్యార్థికి ఖమ్మం ఫస్ట్





**ఖమ్మం (సూర్య బ్యూరో):** కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థి మానస ప్రతిభ కనబరిచి 8.62 సీజీపీఏ పాయింట్లతో బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. గతం లో కూడా బీకాం లో ఖమ్మం ఫస్ట్ సాధించినట్లు తెలిపారు.దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షనే కారణమని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్తో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం మానస ను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య అధ్యాపకులు పాల్గొన్నారు....

# నెలల వారీగా యూరియా సరఫరా...

- ఎరువుల కొరత లేదు - అందుబాటులో యూరియా నిల్వలు ,- రైతులు ఆందోళన చెందవద్దు, - పెనుబల్లి ఏవో ఏవీఎస్ ప్రసాద్ రాజు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....



వంట కాలం మొత్తానికి అవసరమయ్యే యూరియాను ఒకే నెలలో కావాలని రైతులు ఆందోళనలతో సమస్య తలెత్తుతుందని ఈ సీజన్ కి అవసరమైన యూరియా అందుబాటులో ఉందని ఎరువుల కొరత లేదని రైతులు ఆందోళనకు గురికావద్దని మండల వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెనుబల్లి, కొత్త కారాయి గూడెం ద్వారా 90.63 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు వ్యాపారస్తుల ద్వారా 82.215 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. నెలవారీగా యూరియా నిల్వలను అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. సీజన్ మొత్తానికి ఒకేసారి యూరియా ను రైతులు కోరడంతో సమస్య తలెత్తుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులతో చర్చించి మార్కెట్ ఫెడ్ ద్వారా అవసరమైన యూరియాను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి దిగుమతి చేయడం జరుగుతుందని తెలిపారు. గడిచిన రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సీజన్ కి యూరియా సరఫరా పెరిగిందని తెలిపారు. 2023 వర్షాకాలం జూన్ మాసంలో 67.455 మెట్రిక్ టన్నులు, 2024 జూన్ మాసంలో 162.405 మెట్రిక్ టన్నులు, 2025 జూన్ మాసంలో 172. 845 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని అవసరమైన ఎరువులు సకాలంలో సరఫరా చేస్తామని రైతులు సమన్వయం పాటించాలని ఏవో ప్రసాద్ రాజు పెనుబల్లి మండల రైతులకు విజ్ఞప్తి చేశారు.

# మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక

- మాజీ ఎంపీ నామ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. విశ్వాసం, న్యాయం కోసం మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవడమే మొహర్రం ప్రత్యేకత అని స్పష్టం చేశారు. మానవజాతిలో త్యాగం, శాంతి, న్యాయం వంటి ఆదర్శాలు మనలో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. మంచితనం, ధర్మబద్ధత, సేవా మార్గాన్ని గుర్తు చేసుకునే సందర్భమే మొహర్రం అని అభిప్రాయపడ్డారు. ఇమామ్ హుస్సేన్ లాంటి మహోన్నత వ్యక్తుల త్యాగాల నుంచి నేటి తరాలు నేర్చుకోవలసినవి ఎంతో ఉన్నాయని నామ పేర్కొన్నారు. ఈ రోజు త్యాగాన్ని మాత్రమే కాక, ఆ త్యాగం వెనుక ఉన్న విలువలను గుర్తు చేసుకుంటేనే నిజమైన అర్థం దక్కుతుందని అభిప్రాయపడ్డారు.

# ప్రజలను విభజించి పాలించడమే బీజేపీ లక్ష్యం...

-సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:



ఖమ్మం రూరల్ దేశంలోని ప్రజలను విభజించి పాలించడమే బిజెపి లక్ష్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.మండలంలోని పల్లెగూడెం పంచాయతీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామం వద్ద గల ఓ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం రూరల్ మండల సీపీఎం శ్రేణులకు రాజకీయ శిక్షణ తరగతులు రెండు రోజుల్లో భాగంగా మొదటి రోజు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని సీనియర్ కామ్రేడ్ గుంతేటి నాగయ్య ఆవిష్కరించారు.సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన క్లాసులో నున్నా నాగేశ్వరరావు రాజకీయ తీర్మానం అనే క్లాస్ బోధించారు.ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ...ప్రపంచ దేశాలు సైన్స్ వైపు పయనిస్తుంటే భారతదేశ మాత్రం తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తూ విదేశాల్లో ఉద్యోగ,వ్యాపారాలు చేపిస్తున్న బిజెపి నాయకులు దేశంలో పేద పిల్లలు ఇంగ్లీష్ భాష చదవద్దంటూ ఇంగ్లీషు భాషను హేళన చేస్తూ విమర్శిస్తున్నారన్నారు.దేశంలో ఏం జరుగుతుందో తెలియక అమాయక ప్రజలు గందరగోళంలో ఉన్నారని వివరించారు .కులం,మతం,ప్రాంతం పేరుతో ప్రజలను విభజించి తమ పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమన్నారు.ప్రజలను మతం పేరుతో విభజించే మూడుసార్లు అధికారంలోకి వచ్చారని,ప్రజలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి రాబోయే ఎన్నికల్లో బిజెపికి గట్టి బుద్ధి చెప్పాలని కోరారు.దేశ స్వాతంత్ర పోరాటంలో ఎటువంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్,జన సంఘ్ నాయకులు నేడు దేశభక్తి వల్లేవేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని,చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలకు నిత్యం అబద్ధాలు వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. రాముడు పేరుతో రాజకీయాలు చేస్తూ వేరే మతస్తులను శత్రువులుగా చిత్రీకరిస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారన్నారు.ప్రజలంతా రాజకీయాలను అధ్యయనం చేయాలని కోరారు. పార్టీ కార్యక్రమం-సీపీఎం విశిష్టత అనే అంశాన్నిపాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ క్లాస్ బోధించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ...సీపీఎం కార్యకర్తలు నిరంతరం అధ్యయనం చేస్తూనే పోరాటాలు చేయాలని తెలిపారు.సైద్ధాంతికంగా బలంగా ఉన్నప్పుడే శత్రువుకు సరైన రీతిలో సమాధానం చెప్పగలమన్నారు.ప్రతి ఒక్కరు నవతెలంగాణ,మార్క్సిస్ట్ పత్రికను అధ్యయనం చేయాలని సూచించారు.ప్రపంచ రాజకీయాలను అధ్యయనం చేయాలన్నారు.రాజకీయాల్లో సీపీఎం పార్టీ విధానం, ఎత్తుగడలు,ప్రజా సమస్యలపై పోరాటాలు, ఆందోళనలు,గత చరిత్ర ,భవిష్యత్తులో చేయబోయే పోరాటాలను కార్యకర్తలకు వివరించారు. కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.ఈ క్లాసుల్లో సీపీఎం నాయకులు నంద్ర ప్రసాద్,పొన్నెకంటి సంగయ్య, పి.మోహన్ రావు,నందిగామ కృష్ణ,పెండ్యాల సుమతీ,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,వడ్లమూడి నాగేశ్వరరావు,డివిజన్ కమిటీ సభ్యులు,మండల కమిటీ సభ్యులు,శాఖా కార్యదర్శులు,శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు కల్లూరు మండల సిపిఐ మహాసభ ను జయ ప్రదం చేయండి

కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై :



5 భారత కమ్యూనిస్టు పార్టీ కల్లూరు మండలం మూడో మహాసభలో ఆదివారం పట్టణం లోని విజ్ఞాన్ పాఠశాలలో జరుగు తుందని మండల కార్యదర్శి దామాల దయా కర్ రావు తెలిపారు కావున ఈ కార్యక్రమంలో పార్టీ బాధ్యులు ప్రజా సంఘాలు సానుభూతిపరులు తోపాటు పాల్గొనాలని అదేవిధంగా ఈ మహాసభలో భవిష్యత్ పోరాటాలకు సిద్ధమయ్యేందుకు ఈ మహాసభల్లో చర్చించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసిం హారావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, లతోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని మండల కార్యదర్శి తెలిపారు .ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# అచ్చమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



కామేపల్లిసూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలోని తాళ్ళగూడెం గ్రామానికి చెందిన కామేపల్లి సొసైటీ అధ్యక్షులు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, వీరనారాయణ మాతృమూర్తి పుచ్చకాయల అచ్చమ్మ ఇటీవల మృతి చెందారు. శనివారం జరిగిన సంస్మరణ సభ కు ఇల్లెందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరయ్యారు తొలుత అచ్చమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారితో పాటు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గార్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనియాకుల రామారావు, బయ్యారం మండల అధ్యక్షులు మూసలయ్య, మాజీ ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు, లక్ష్మయ్య, యాదవ్ సంఘం నాయకులు, సిపిఐ మండల నాయకులు పుచ్చకాయల వెంకటకృష్ణ, వివిధ పార్టీల నాయకులు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# కోలాహలంగా పుణ్యక్షేత్రాల బస్ యాత్ర

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



సత్తుపల్లి డిపో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మూడు పుణ్యక్షేత్రాల యాత్ర శనివారం కోలాహలంగా ప్రారంభమైనది. సత్తుపల్లి డిపో నుండి డీలక్స్ బస్సు ఆంధ్రప్రదేశ్లోని పారిజాత కొండ, వాడపల్లి, ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రాల దర్శన నిమిత్తం ఏర్పాటుచేసిన ప్రత్యేకమైన బస్సును సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి శనివారం ఉదయం ప్రారంభించారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన శ్రీ భక్తాంజనేయ భజన బృందం రజని ఆధ్వర్యంలో 40 మంది ఈ బస్సులో టికెట్లు చేసుకుని వెళ్లారు. ముందుగా పారిజాత కొండ ను దర్శించుకున్న అనంతరం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనము ప్రదక్షిణ తదనంతరం చిన్న తిరుపతిగా పేరుందిన ద్వారకాతిరుమలను దర్శించుకుంటారు. భక్తులు ఆర్టీసీ బస్సులను ఆదరించడం ఆర్టీసీ వారు పుణ్యక్షేత్రాల దర్శని పేరుతో ఏర్పాటు చేసిన డీలక్స్ బస్సులకు ఆదరణ జరగడంతో రెట్టింపు ఉత్సాహంతో సత్తుపల్లి ప్రతివారం కొత్త కొత్త పుణ్యక్షేత్రాలను కలుపుతూ బస్సులను ఏర్పాటు చేస్తున్నారు. జూన్ 27వ తేదీన మద్ది ఆంజనేయ స్వామి టెంపుల్, ద్రాక్షారామం, పెనుగొండ కన్యకాపరమేశ్వరి ఆలయం, వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం, ద్వారక తిరుమల దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. మూడు బస్సులు బుకింగ్ కావడంతో రెట్టింపు ఉత్సాహంతో శనివారం 3 పుణ్యక్షేత్రాలను కలుపుతూ కేవలం 600 రూపాయలు భక్తులకు డీలక్స్ బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. శనివారం బయలుదేరిన డీలక్స్ బస్సు లో ఉన్న భక్తులందరికీ భక్తాంజనేయ భజన బృందం వారు అల్పాహారం మరియు అన్నదానం ఏర్పాటు చేయడం విశేషం.

# మండల రైతులు మిర్చికి ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారు

**-రైతులు ఎరువులపై అందోళన వద్దు..**
**-రైతుల అవసరాలకు అదనంగానే స్టాక్ -**
**జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై5) మండలంలోని రైతులు సత్యా మాయ పంటలకు ప్రయత్నాలు చేస్తున్నారు.మిర్చిపంట దిగుబడి తగ్గటం రేటు హెచ్చుతగ్గులతో ఈ ఏడాది మిర్చి పంట విస్తీర్ణం తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారని జిల్లావ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య అన్నారు.శనివారం సింగరేణి మండలంలో పంటలను పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పత్తి పంటను జూన్ చివరి మాసం వరకు వేశారన్నారు.జిల్లాలో పత్తి విస్తీర్ణం సుమారు 2.50 లక్షల ఎకరాలు సాగు చేశారని తెలిపారు.మిర్చి తగ్గించి పత్తి సాగు పెరిగిందన్నారు.ఎరువులు అవసరాలకు మించి అందుబాటులో ఉంచాలని రైతులు ఎలాంటి అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత నాల్గు ఏండ్ల ఎరువుల అవసరాలను బేరిజూ వేసి ఎరువులను నిల్వ ఉంచటం జరిగిందన్నారు. రైల్వే లేక్ పాయింట్ ఖమ్మం నుండి పందిళ్లపల్లికి మార్చటం వలన మార్చి, ఏప్రిల్ మాసంలో యూరియాకు కొంత ఇబ్బంది వచ్చినా దానిని అధికమించామన్నారు. జూల్కె అవసరాలకు సరిపడ యూరియా అందుబాటు ఉందని, అగష్టు మాసం అవసరాలకు తగిన ఎరువులను దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సీజన్ మొత్తానికి సరిపడ ఎరువులను ఒకేసారి తీసుకోకుండా ప్రస్తుత అవసరాలకు సరిపడి మాత్రమే తీసుకోవాలని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని రైతులకు సూచించారు. నానో యూరియా, డీఏపీతో ఎరువు వృధాకాకుండా మొక్కలకు సరిపడ అందుతుందన్నారు. దీంతో రైతుకు పెట్టుబడి తగ్గటంతో పాటు పంటకు మంచిదన్నారు.ఎరువులను ఎంఆర్పీ ధరలకు మించి అమ్మినా,బ్లాక్ చేసిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.డీఏవో వెంట ఏవో బీ.అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్,సోసైటీ డ్కెరక్టర్ కొత్తూరి రామారావు,రైతులు పాల్గన్నారు.

---

# ఆదానీ,అంబానీల అభివఅద్ధి దేశాభివఅద్ధిగా చూపుతున్న నరేంద్ర మోడీ

**-మోసపూరిత విధానాలపై చ్కెతన్యం కావాలి**
**-బండారి రమేష్**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జూలై5) భారతదేశంలో ప్రధాని మోడీ కార్పొరేట్ మిత్రుల్కెన అదాని,అంబానీల అభివృద్ధిని దేశాభివృద్ధిగా బీజేపీ చూపుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారి రమేష్ విమర్శించారు.శనివారం సింగరేణి మండలం గాంధీనగర్‌లో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగుతులు ప్రారంభమైనాయి. ఈకార్యక్రమంలో పాల్గని ప్రసంగిస్తూదేశంలో నయాపాసిస్టు విధానాలను అవలంభిస్తూ దేశాన్ని బీజేపీ ప్రమాద అంచులోకి తీసుకవెళ్తుందన్నారు.ఒక వైపు మతోన్మాదం మరోవైపు కార్పొరేట్ శక్తులకు ప్రోత్సహం, సామాన్యుల విస్మరణ,కుల,మత, ప్రాంతీయ విద్వేషాలతో మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ప్రయివేటీకరణను పెంచి పోషించటంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందన్నారు. పెరిగిన ధరలతో సామాన్యుల జీవన ప్రమాణం దెబ్బతింటుందన్నారు దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయని, యువత నిరుత్సహంతో పెడద్రోరణి పడుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాటవేత, అసంపూర్తి పనులు చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై సీపీఐ(ఎం) ప్రజలను ఐక్యపరచి ప్రజా పోరాటాలను ఉదఅతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా కే నరేంద్ర వ్యవహరించగా ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు కేశగాని రామ్మూర్తి ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మండల నాయకులు వజ్జా రామారావు, భానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, కేశగాని ఉపేందర్, రేగళ్ల మంగయ్య,యనమనగండ్ల రవి,అజ్మీర శోభన్,ఎండి ఇస్మాయిల్, వల్లబోయిన కొండలరావు,భూక్య లక్ష్మణ,పోతర్ల నాగేశ్వరరావు,ఈసం సలీం,భాగం వెంకటప్పారావు,తలారి దేవప్రకాష్, కరపటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రతి ఎకరాకు నీళ్లు అందించటమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

**-ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు**



**కల్లూరు జులై05(సూర్య న్యూస్):**

కల్లూరు మండలంలో శనివారం ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు సుడిగాలి పర్యటన చేపట్టారు. పర్యటనలో భాగంగా చెన్నూరు లింగాల గ్రామాల్లో పలువురిని పరామర్శించారు. లింగాల గ్రామంలో దేవరపల్లి మంగపతి ఇటీవల కాలంలో మోకాళ్ళ శాస్త్ర చికిత్స చేయించుకోవడంతో ఆయనను పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఎకరానికి నీళ్లు అందించి రైతులను ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యమని ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు అన్నారు. ఈ ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందని, రైతంగానికి సాగు నీరు అందించే దిశగా సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. రైతులను సకాలంలో ఆదుకునే విధంగా సీఎం తొమ్మిది రోజులలో రైతు భరోసాను రైతుల ఖాతాలో జమ చేశారన్నారు. రైతులెక్కడ పైసలకు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం రైతాంగానికి సహాయం చేస్తుందని, సన్న ధాన్యానికి బోనస్ ఇస్తానని చెప్పి మాట నిలబెట్టు కుందని అన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ద్వారా రిపేర్ పనులు రైతాంగానికి ఎక్కడ ఇబ్బంది లేకుండా ఎక్కడైతే రిపేర్లు ఉన్నాయో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ప్రజాధనం ఎక్కడ దుర్వినియోగం కాకుండా ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టెలికాం డైరెక్టర్ యాస వెంకటేశ్వరరావు, నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్ ,మట్టూరి జనార్ధన్ ,తాళ్ల వెంకటేశ్వరరావు, యాస శ్రీకాంత్ ,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఉద్యోగ విరమణ బకాయిలు సత్వరం చెల్లించాలి

**-పెన్షనర్ల సంఘ అధ్యక్షులు పరిశ పుల్లయ్య**



**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):**

ఉద్యోగవిరమణచేసిన పెన్షనర్లకు చెల్లించాల్సిన మొత్తాలు సత్వరం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం నాడు స్థానిక కృషిభవన్ లో జరిగిన పెన్షనర్ల సమావేశానికి అధ్యక్షత వహించిన పరిశపుల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసి సంవత్సరం గడచినా, బకాయిలు చెల్లించటంలో ప్రభుత్వ వైఫల్యం కారణంగా పలువురు పెన్షనర్లు మరణించారని, ఇప్పటికైనా పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు సత్వరం చెల్లించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షనర్లకు చెల్లింపులు ప్రారంభించకపోతే రాబోయే రోజుల్లో పెన్షనర్ల ఉద్యమాలకు సిద్దం కావాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పరిశపుల్లయ్య పిలుపిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు పెన్షనర్లను ఆందోళనకు గురిచేస్తున్నాయని, ఐక్యతతో సాధించిన హక్కులకు ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చేయత్నాలను తిప్పికొట్టాలని ఉపాధ్యాయ సంఘ పూర్వ ప్రధాన కార్యదర్శి విమనోహరరాజు పెన్షనర్లను కోరారు.జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం చేస్తున్న కృషి తో పలువురు పెన్షనర్లు సకాలంలో పెన్షన్ తీసుకుంటున్నారని, పెన్షనర్లను ఎప్పటికప్పుడు చైతన్యం చేస్తున్నట్టు ప్రధానకార్యదర్శి రాయలం వికుమార్ తెలిపారు.సమావేశంలో భాస్కరాచారి,పి. వీరభద్రరావు, మేరిఏసుపాదం, పివిఆర్కేప్రసాద్, లక్ష్మి సుజాత, అంజలి, వెంకటేశ్వర్లు, హుస్సేన్, రవీంద్ర, నాగప్రసాద్ పాల్గొన్నారు.

# బికేఎంయు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండు ఆదినారాయణ ఏకగ్రీవ ఎన్నిక

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**



సిపిఐ అనుబంధ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండు ఆదినారాయణ ఏకగ్రీవ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు తెలిపారు .శుక్రవారం జిల్లా మహాసభ కొణిజర్లలో జరిగిన సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది సత్తుపల్లి నియోజకవర్గం నుండి దండు ఆదినారాయణను జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎన్నుకున్నారు . సత్తుపల్లి నియోజకవర్గంలో అనేక పోరాటాల నాయకత్వం వహించి ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఉపాధి హామీ కూలీల సమస్యలపై అనేక ఆందోళన నిర్వహించారు . చెరుకుపల్లి యాతాలకుంట లో పూడు భూములు ఇళ్ల స్థలాలు సాధించారు అదేవిధంగా వేంసూరు ఎర్రగుంటపాడు గ్రామాల్లో ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహించి పేదలకు ఇల్లు సాధించి పెట్టారు . సత్తుపల్లి పట్నంలో ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహించి పేదలకు గుడిసెలు వేసి పట్టాలు సాధించి పెట్టారు తన పోరాట పటిమను గుర్తించిన జిల్లా నాయకత్వం వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికైన జరిగింది. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్కే రంజాన్ బి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పాలకుర్తి వీరయ్య రామలక్ష్మి కిన్నెర మారయ్య దారబోయిన రాజు మరియు నాగరాజు లను ఎన్నుకున్నట్లు దండు ఆదినారాయణ తెలిపి పత్రికలకు విడుదల చేశారు .

# ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ మరియు తాసిల్దార్ ను కలిసి మున్సిపాలిటీ ప్రజలు

## – సమస్యల గురించి వినతి పత్రం అందజేసిన భూక్యా.సురేష్ నాయక్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్: శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని పలు ప్రజా సమస్యలు అయినటువంటి డంపింగ్ యార్డ్ కు ప్రత్యేక స్థలం కేటా యింపును (ప్రస్తుతం చెత్త డంప్ ను శ్మశాన వాటికలలో డంప్ చేస్తున్నందున వాటివల్ల వచ్చే దుర్వాసన మరియు వర్షాకాలం అయినందున ప్రజలు అంటువ్యాధులతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు) పరిష్కరించాలని కోరుతూ అలాగే స్థానిక శ్రీరామ్ నగర్ లో కల్వర్ట్,రోడ్లను వీధి దీపాలను,స్తంభాలను మరియు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో దోమల నివారణకై ఫాగింగ్ చేయాలనే పలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ అళ్ళ.శ్రీనివాస్ రెడ్డి మరియు ఖమ్మం రూరల్ తాసిల్దార్ రామ్ ప్రసాద్ కు వినతి పత్రం అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కల్లెం శేష్ రెడ్డి,అజ్మీరా.అశోక్ నాయక్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి శుభాకాంక్షలు

## –మాజీ ఎంపీ నామ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శనివారం నాడు మీడియా కు ప్రకటన విడుదల చేసారు. ఇది తెలుగు సంప్రదాయాల్లో ముఖ్యమైన ఆధ్యాత్మిక పర్వదినమని, పవిత్రతకు ప్రతీకగా పరిగణించబడే ఈ రోజున ఉపవాస దీక్ష, ధ్యానాలు చేయడం ద్వారా మనస్సుకు ప్రశాంతతను కలుగుతుందన్నారు. ఈ రోజు "పేలాల పండుగ"గా కూడా ప్రసిద్ధి చెందిందని, మన ఆచారాలను పాటిస్తూ సత్యము, శాంతి, సేవా మార్గంలో ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిలో ధర్మబద్ధమైన ఆలోచనలు, సత్సంకల్పాలు కలిగించాలని, ఆధ్యాత్మిక చింతనతో పాటు సమాజంలో సేవా భావనను పెంపొందించుకోవాలన్నారు. కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసి, సంస్కృతి, సంప్రదాయాల పట్ల యువతలో అవగాహన పెంపొందించాలన్నారు. భగవంతుడి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని, ఆనందం లభించాలని ఆకాంక్షించారు.

# బీసీ కార్యాలయ భవనానికి భూమిని మంజూరు చేయండి

## – బీసీ నేతలు ఎమ్మార్వోకు వినతి



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 5 : పట్టణ కేంద్రం లో బీసీ కార్యాలయ భవనానికి భూమిని మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బయ్యారపు నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అఖిలపక్ష కుల నాయకులతో కలిసి శనివారం నాడు స్థానిక కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడికి ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ వినతి పత్రాన్ని అందజేశారుఅనంతరం తహసీల్దార్ సాంబశివుడి తో పాటుగా ఆర్డీఓ రాజేందర్ లకు శాలువాలతో సత్కరించి మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటాలను వారికి బహుకరించారు.ఈ కార్యక్రమంలోఓసీ సమాజ వర్గం నుంచి భాగం ప్రభాకర్ చౌదరి,అంకిరెడ్డి సత్యన్నారాయణరెడ్డి ఎస్సీ సామాజిక వర్గం నుంచి బాలసౌరి మైనారిటీ ల నుంచి బాజీ ,గౌస్ బీసీ సంక్షేమ సంఘం కల్లూరు మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ ,నియోజకవర్గం నాయకులు ఆళ్లకుంట నరసింహారావు,పమ్మి భరత్ ఏనుముల రాము, రాజబోయిన శ్రీను, మట్టా రామకృష్ణ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే సర్వీస్ రోడ్డు మీద రైతుల పంట పొలాలకు రహదారి సౌకర్యం కల్పించాలి

## –రైతు సంఘం ఆధ్వర్యంలో గండగలపాడు వద్ద రైతులు నిరసన

## –హైవే నిర్మాణం కోసం భూములు బలవంతం గా తీసుకుని ప్రభుత్వం రైతుల పంటపొలాలు కు దారి, కాలువలు సౌకర్యం బంద్ చేస్తే ప్రతిఘటన తప్పదు

## –తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



వైరాసూర్యమేజర్ న్యూస్:ు– కోటి రూపాయలు విలువైన సాగు భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం బలవంతం గా తీసుకున్న ప్రభుత్వం , రైతులు పంట పొలాల కు దారులు లేకుండా ,పంట కాలువలు లేకుండా అడ్డ గోడలు నిర్మాణం చేపట్టడం తగదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం గండగలపాడు రైతులు గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి ప్రక్కన నుంచి తమ పంట పొలాల్లో కి రహదారి సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేస్తూ హైవే వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ భూ సేకరణ సందర్భంగా రైతులు సౌకర్యాలకు అట్టకం లేకుండా అండర్ పాస్ లు, కాలువలు పై బ్రిడ్జి లు, డొంక రోడ్డు, పంట కాలువలు ధ్వంసం చేయకుండా అని జాగ్రత్తలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు అని గుర్తు చేశారు, రైతులు నుంచి ఒక్కొక్క ఎకరం కోట్ల రూపాయలు విలువ చేసే సాగు భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం బలవంతం గా తీసుకున్న ప్రభుత్వం రైతులు పంట పొలాల్లో కి సర్వీస్ రోడ్డు లేకుండా చేయడం వల్ల వందల ఎకరాల సాగు భూములు పడవు ఉండే అవకాశం ఉంటుంది అన్నారు, గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంతో రెండు వైపులా రైతుల భూములు విభజన జరిగిందని ఒకవైపు దారి పూర్తిగా మూసుకో పోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అందుకే సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు, రైతులు సౌకర్యాలకు అట్టకం లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, గ్రామ అధ్యక్షులు పుచ్చకాయల రామయ్య కార్యదర్శి కామినేని రవి, బాధిత రైతులు చిత్తూరు మురళి, బొల్లెపోగు శ్రీను,ఇమ్మడి వీరభద్రం, మచ్చా సత్యం, మచ్చా మణి, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్,గుంటుపల్లి మాధవరావు గుంటుపల్లి అప్పారావు, గోరంట్ల వెంకటేశ్వరరావు, పల్లె బోయిన కృష్ణ బెజవాడ సంగయ్య, ఉపేందర్ ,నరేష్, వడ్లమూడి మధు, మాదపాటి రాజేష్ రైతులు పాల్గొన్నారు

# నాలుగు లేబర్ కోడ్లన్నీ వెంటనే రద్దు చేయాలనీ సమ్మె పోస్టర్స్ ఆవిష్కరణ

## – పి ఎస్ సి డబ్ల్యు యు రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: పెట్టుబడిదారుల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బలి చేస్తుందని, అందుకని కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం, రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడం కోసం నూతన మార్కెట్ విధానాన్ని అమలు చేయడం కోసం తీవ్రమైన కృషి జరుపుతుందని వీటిని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఈనెల తొమ్మిదిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని దీని జయప్రదం కోసం కార్మిక వర్గం రైతాంగం సమ్మెలో పాల్గొనాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (పి ఎస్ సి డబ్ల్యు యు) కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ పిలుపునిచ్చారు. సత్తుపల్లి సింగరేణిలో సమ్మె పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడున్నర శతాబ్దల లో కేంద్రంలో పాలకవర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో నిరంతరం దాడి చేస్తూనే ఉన్నారని అధికార పార్టీలకు పూర్తి మెజార్టీ లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్న బూర్జ్వా పార్టీల సహకారంతో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అమలుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారని వారు అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం మతోన్మాద పాలకులు ఈ నాలుగు కోడ్స్ ను ప్రభుత్వం అనుసరించే కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసర్వించుకోవాలని వారి కేంద్రాన్ని ప్రభుత్వాన్నికోరారు . మన ముందు తరాల వారు అనేక త్యాగాలు చేసి రక్తం చిందించిన ఫలితంగా అనేక హక్కుల సాధించుకున్నాం ఈ హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం నెలకు రూ" 26000 గా నిర్ణయించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, నెలకు కనీస పెన్షన్ కార్మికులకు 9000 ఇవ్వాలని, అసంఘటిత కార్మికులు మరియు వ్యవసాయ కార్మికులతో అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, కనకయ్య, జి శ్రీను, వై సుందర్ రావు, కే ఆనందరావు, బి వెంకటేశ్వర్లు, కే శ్రీను, ఎస్.కె అప్రోచ్, ఈ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాశీమల్ల వెంకట్ కుటుంబానికి అండగా టిఆర్ఎస్ పార్టీ.....



చింతకాని సూర్య మేజర్ న్యూస్:– చింతకాని మండలం చిన్న మండవ గ్రామానికి చెందిన కాసిమల్ల వెంకట్ కుమారులు నాగ గోపి,నందకిషోర్ లు ప్రమాదవశాత్తు చిన్న మండవ మున్నేరులో గల్లంతై మరణించిన విషయం తెలిసిందే. శనివారం వారి భౌతిక కాయాలను ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు లు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాశీమల్ల వెంకట్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పెండ్యాల పుల్లయ్య పరస గాని ఏడుకొండలు బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

**కాంగ్రెస్ పార్టీ నాయకుల పరామర్శ.....**

చింతకాని మండల పరిధి లోని చిన్నమండల గ్రామానికి చెందిన యువకులు కాసిమల.నాగగోపి (23) నంద కిషోర్(19) అకాల మరణాన్ని తెలుసుకొని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పిల్లల మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ పరామర్శించారు. చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరసగాని వెంకట్రాములు, చింతకాని మండల సేవాదళ్ అధ్యక్షులు పర్సగాని సతీష్, మరీదు రామకృష్ణ, మండే శ్రీనివాసరావు, మొచర్ల చంద్రశేఖర్,జానీ, విజయ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ డ్రైవర్స్ కు సీఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు పంపిణీ





కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణిలో పనిచేస్తున్న కన్వీయన్స్ డ్రైవర్లకు కొత్తగూడెం ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో ట్రాన్స్ పోర్ట్ జీఎం ఎం రామనాథం, ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్బు కిష్టాఫర్ ల చేతుల మీదగా మొట్టమొదటిగా సీఎంపిఎఫ్ పాస్ బుక్కులను శనివారం పంపిణీ చేశారు. ముందుగా ఇటీవలనే నూతనంగా ట్రాన్స్పోర్ట్ జనరల్ మేనేజర్గా బాధ్యతలు చేపట్టిన ఎం రామనాథంకి కన్వీయన్స్ డ్రైవర్స్ ఫ్లవర్ బొకే ఇచ్చి సత్కరించారు. అనంతరం అధికారులు,యూనియన్ నాయకులు కలిసి కార్పొరేటు ప్రైవేట్ కన్వెయన్స్ డ్రైవర్లకు సీఎంపిఎఫ్ పాస్బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో 2022 నుండి సీఎంపిఎఫ్ ప్రైవేటు డ్రైవర్లకు ప్రారంభమైనదని దానికి సంబంధించిన 2022 - 23 మార్చి వరకు కటింగ్ అయిన పిఎఫ్ నగదు వివరాలను నమోదు చేశారని, అతి కొద్ది రోజులలో 2023- 24 సంవత్సరం కి సంబంధించినవి తెలియజేస్తారని తెలిపారు. 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు సీఎంపిఎఫ్ ఆన్లైన్లో అప్డేట్స్ చూసుకోవాలని, ప్రతి డ్రైవర్ సీఎంపిఎఫ్ నగదును తమ భవిష్యత్తు అవసరాల కోసం ఉపయోగించుకొని, సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. సీఎంపిఎఫ్ పాస్ బుక్కులు ఇప్పించడానికి కృషిచేసిన ఏఐటీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామసేసయ్య, క్లర్కు నాగరాజు, డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జె మధుకుమార్, నాగిరెడ్డి నరసింహారావు, రవి, పవన్, లోకేష్, ముత్తర్ రామస్వామి, రామానుజం, నరేష్, లక్ష్మీనారాయణ, సతీష్ పాల్గొన్నారు.

## కేజీబీవీ ఆవరణంలొ మొక్కలు నాటిన బిజెపి నాయకులు

### మోడీ 11ఏళ్ల పాలన విజయవంతమైన సందర్భంగా కార్యక్రమం

### దేశం అభివృద్ధి పథంలో ముందుకెళుతుంది :చిలుకూరి రమేష్





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయ ఆవరణలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు మొక్కలు నాటారు. బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్,బిజెపి కిసాన్ మోర్చా మండల నాయకులు, కెజిబివి పాఠశాల ఉపాధ్యాయునిలు, విద్యార్థునులతో పాఠశాల ఆవరణలో మామిడి, సపోటా, జామ, ఉసిరి పలు రకాల పండ్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చిలుకూరి రమేష్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 ఏళ్ళ పరిపాలన విజయవంతమైనందున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ప్రధానిగా మోడీ రైతుల కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. దేశ ప్రజలకు మోడీ అందిస్తున్న సుపరిపాలనకు శుభ సూచికంగాపాలన ప్రధానమంత్రి మోడీకి జన్మనిచ్చిన మాతృమూర్తి పేరుతో పార్టీ నాయకులు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవడమే కాకుండా భవిష్యత్తులో వాటి ఫలాలను పొందవచ్చని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు పుల్లారావు, గోపాల్ రావు, గుగులోత్ రాంబాబు, నర్సనేని కృష్ణ, కస్తూర్బ విద్యాలయ ప్రిన్సిపల్ పద్మజ, ఉపాధ్యాయులు దేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఈనెల 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి





జేఏసీ నాయకుల పిలుపు

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) - కేంద్రప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న కొత్త లేబర్కోడ్స్ ఉపసంహరించు కోవాలని, కోల్ ఇండియా, సింగరేణి సంస్థలకు బొగ్గు బ్లాక్ లను కేటాయించాలని ఏఐటీయూసీ , ఐఎన్టియూసి, సిఐటియు, టిబిజికెఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కొత్తగూడెం ఏరియా వీకే 5గనిలో ఐఎన్టియూసి పిట్ కార్యదర్శి చిలక రాజయ్య అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్లో ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,ఏఐటీయూసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏజె రమేష్, టీబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య తదితర నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందన్నారు. కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసమరించుకోవాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందన్నారు.నాలుగు లేబర్ కోడ్స్ అమలు అయితే పర్మిట్ ఉద్యోగ స్థానంలో ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ వస్తుందని, యూనియన్లను నిర్వీర్యం చేసే విధంగా , యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు అధికారం రిజిస్ట్రార్ కు కల్పించబడిందని, భవిష్యత్తులో కొత్త యూనియన్ రిజిస్ట్రేషన్ ప్రారంభము అయ్యే అవకాశాలు లేవని తెలిపారు. మేనేజ్మెంట్ తన ఇష్టం వచ్చిన వారిని గుర్తింపు సంఘంగా నియమించుకోవచ్చని ఈ కోడ్లో ఉందన్నారు. సీఎం పిఎఫ్ కాంట్రిబ్యూషన్ 12 శాతం నుండి 10 శాతానికి తగ్గించే విధంగా ఉందని దీని మూలంగా ఉద్యోగులకు రిటైర్డ్ అయ్యే సమయానికి లక్షలాది రూపాయలు నష్టం జరుగుతుందని, కంపెనీకి నష్టం వస్తే పీఎఫ్ అమౌంట్ నుండి రిక్వెరీ మినహాయింపు పొందవచ్చు అని తెలిపారు. లేబర్ ఇన్స్పెక్టర్ పేరు ఫెసిలిటేటర్ గా మార్చారని కార్మికులకు అనుకూలంగా ఉండే అతను యాజమానికి అనుకూలంగా మారే అవకాశాలు ఉన్నాయని ఈ కోడ్లో ఉందని తెలిపారు.కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర , ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9న జరిగే సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, జె గట్టయ్య, కత్తెర్ల రాములు,సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, ఎస్ నాగేశ్వరావు, భూక్యా రమేష్,డీవీ రమణ, కుర్రు రమేష్, సాయిపవన్, రాంచందర్, అదేవిదంగా ఐఎన్ టీయూసి నుండి డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, పోశం శ్రీనివాస్, సకినాల సమ్మయ్య, చిలక రాజయ్య, సీతారాం, హుస్సేన్, సాంబమూర్తి, బాలు,శంకర్, రామ్మోహన్, వీరన్న, సిఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ జె రమేష్ విజయగిరి శ్రీనివాస్, నర్సింహారావు, రమేష్, టీబిజికెఎస్ కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,వెంకటేశ్వర్లు,డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మొదటి త్రైమాసికంలో నూరు శాతం బొగ్గు రవాణా సాధించిన సింగరేణి




సీఎండీ ఎన్. బలరామ్ హర్షం

### జులై లో రోజుకు 1.8 లక్షల టన్నుల ఉత్పత్తి, 2.15 లక్షల టన్నుల రవాణా సాధించాలి

### ఈ నెలలో కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు భూమి పూజ

### వర్షాకాలపు జాగ్రత్తలతో ఓసీ గనుల నుండి నిరాటంకంగా బొగ్గు ఉత్పత్తి సాగించాలి

### భూగర్భ గనులలో ఉత్పత్తిని గణనీయంగా పెంచాలి


### ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం

కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడం పై సీఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటించారు. ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు బొగ్గు రవాణా లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 103 శాతం తో కంపెనీ 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 99 శాతం తో కంపెనీ 159.9 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి సాధించింది. శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ నుంచి సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సంస్థ డైరెక్టర్లతో, అన్ని ఏరియాల్లోని జీఎంలతో త్రైమాసిక ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కూడా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జులై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ ఏరియా ప్రగతిపై సంబంధిత ఏరియా జీఎంతో సమీక్షించారు. ఉత్పత్తికి అవరోధంగా ఉన్న అంశాల పైన ఆయన అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కాగా కొత్తగూడెంలో అన్ని అనుమతులు మంజూరైన వీకే ఓపెన్ కాస్ట్ గని భూమి పూజ కార్యక్రమాన్ని ఈ నెలాఖరులో నిర్వహించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇల్లందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్ మైన్ కు సంబంధించిన పర్యావరణ, అటవీ శాఖ అనుమతులకు సంబంధించి ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు తీసుకుంటున్న చర్యలపై నిశితంగా చర్చించారు. వినియోగదారులకు ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేయడానికి ప్రతీ ఏరియాలో సిహెచ్ పి లలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే రక్షణకు సంబంధించి ప్రతీ గనిలో రక్షణ ఆడిట్లను నిర్వహించాలని, రక్షణ లోపాలు లేకుండా సవరించాలని ఆయన సేఫ్టీ విభాగం వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ప్రారంభమైన బొగ్గు ఉత్పత్తి పై కూడా ఆయన సమీక్షించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న బొగ్గును సమీపంలోని చండిపడా రైల్వే సైడింగ్ కు రవాణా చేయడానికి తగు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి సూర్యనారాయణ(ఆపరేషన్స్ ), కె. వెంకటేశ్వర్లు(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ),గౌతమ్ పొట్రు(పా), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, అడ్వైజర్ (ఫారెస్ట్రీ) మోహన్ పరిగెన్, జీఎం (సి పి పి) ఏ.మనోహర్, కార్పొరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# భాజపా నూతన రాష్ట్ర అధ్యక్షుడును కలిసిన నెల్లూరి

**-రామచంద్రరావును సన్మానించిన జిల్లా నేతలు**

**- జిల్లాలో పార్టీ బలోపేతంపై సూచనలు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచంద్రరావు బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు శనివారం హైదరాబాద్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ భేటీ సందర్భంగా పార్టీ బలోపేతంపై ప్రత్యేకంగా చర్చ జరిపారు. బూత్ స్థాయిలో కార్యకర్తల శక్తిని పెంచడం, గ్రామీణ స్థాయిలో పార్టీకి మరింత ఆదరణను సంపాదించడం, యువతను ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టే అంశాలపై ఇద్దరు నేతలు మంతనాలు జరిపారు.నూతన అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత చొరవగా, ప్రజలకు చేరువ అయ్యే విధంగా నడిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఖమ్మం జిల్లా బీజేపీ కూడా అదే దిశగా కృషి చేస్తుందని కోటేశ్వరరావు పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు పార్టీ ఐక్యత, గడ్డపై బలపడే అంశాలను చర్చించినట్లు సమాచారం. పార్టీ లోపల విభేదాలు ఉండకూడదని, నూతన శక్తితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు సూచించారు. పార్టీలో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కార్యకర్తలను చైతన్యవంతం చేయాలని కోరారు.ఖమ్మం జిల్లాలో బీజేపీకి మరింత బలం చేకూర్చేందుకు కార్యాచరణ రూపకల్పన చేసేందుకు రాష్ట్ర నేతలతో సమన్వయం కొనసాగుతుందని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్నా రవికుమార్, గంట్యాల విద్యాసాగర్ , సన్నే ఉదయ ప్రతాప్ , మందడపు సుబ్బారావు, నెల్లూరు బెనర్జీ తదితరులు ఉన్నారు.

# వర్షా కాలంలో పిల్లలు జాగ్రత్త

**-సెల్ఫీలని చెరువులు వాగుల దగ్గరకు వెళ్ళవద్దు**

**- ఖమ్మం రూరల్ తాసిల్దార్ పి. రాంప్రసాద్**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:** ఖమ్మం రూరల్ మండలంలో అందరికి నమస్కారం,గౌరవనీయులైన తల్లి దండ్రులకు, మండలంలోని ప్రజలకు మరియు మండల ంలోని రైతులకు తెలియజేయునది ఏమనగా ఈ వర్షాకాలం అనగా జూలై, ఆగస్టు మరియు సెప్టెంబర్ మాసములలో వర్షాలు అధికముగా పడుతాయి కాబట్టి మీ యొక్క పిల్లలను మునేరువాగు, చెరువులు, వర్షాధార బావులు, వర్షాలు వచ్చినపుడు వాగులు దాటడం, వాగులు , చెరువులు దగ్గర సెల్ఫీలు దిగడం, చెరువులు దగ్గర చేపలు పట్టడం , ఈతకు వెళ్ళడం మరియు పశువులను చెరువులు, వాగుల దగ్గరికి పంపడం వంటివి ప్రోత్సహించ వద్దని అందరికి సవినయంగా కోరుకుంటున్నాను. మీ యొక్క పిల్లల విలువైన ప్రాణాలు కాపాడుకోవలసినదిగా కోరవైనది.ఇట్టి విషయం ను అన్ని దినపత్రికలలో , ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచురించ వలసినదిగా కోరుతూ మీ వంతు బాధ్యతగా అందరూ అన్ని గ్రామాలలో అందరికి అవగాహన కలిపించవలసినదిగా అందరూ మీడియా మిత్రులను పేరు పేరునా కోరనైనది మీ తాసిల్దార్ ఖమ్మం రూరల్ రాంప్రసాద్.

# బండి సంజయ్‌ని కలిసిన నెల్లూరి

**-పార్టీ అభివృద్ధిపై విస్తృత చర్చ, -బండిని సన్మానించిన జిల్లా నేతలు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హైదరాబాద్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌ను ప్రత్యేకంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఖమ్మం జిల్లాను ప్రాతినిధ్యం వహిస్తూ పార్టీని బలోపేతం చేయడంలో తమ నిబద్ధతను స్పష్టం చేశారు. ఈ భేటీలో ఖమ్మం జిల్లాలో బీజేపీ కార్యకలాపాలు, పునాదులు బలోపేతం చేయాల్సిన అవసరాలు, బూత్ స్థాయిలో కేడర్ నిర్మాణం, స్థానిక నాయకత్వ శక్తిని పెంపొందించడం, యువతను ఆకర్షించే కార్యక్రమాలు నిర్వహించాల్సిన విషయాలు చర్చకు వచ్చాయి.బండి సంజయ్ మాట్లాడుతూ, "పార్టీని గ్రామీణ స్థాయిలో విస్తరించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త చొరవ చూపాలి. కేంద్ర పథకాలను ప్రజలకు చాటిచెప్పే బాధ్యత మనపై ఉంది. ప్రతి నియోజకవర్గం బలంగా మారాలంటే స్థానిక నేతలు బాధ్యతతో పని చేయాలి," అని సూచించారు.ఈ సమావేశం ఎంతో సానుకూల వాతావరణంలో జరిగింది. పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న జిల్లా నాయకుల సహకారం వల్లే బీజేపీ తెలంగాణలో దూసుకెళ్తోందని బండి సంజయ్ పేర్కొన్నారు. నెల్లూరి కోటేశ్వరరావు చూపిన మర్యాద, ఇచ్చిన అభినందనల పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మున్నా రవికుమార్, గంట్యాల విద్యాసాగర్ , మందడపు సుబ్బారావు, నెల్లూరు బెనర్జీ తదితరులు ఉన్నారు.

# ప్రపంచ జునోసె స్ డే పై అవగాహన!



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** జూనోటిక్ వ్యాధుల ప్రమాదంపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 6 న ప్రపంచ జూనోసెస్ డే నిర్వహించడం జరుగుతుందని కామేపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ జి నాగులు అన్నారు. కామేపల్లి జూనియర్ కళాశాలలోజూనో సెస్ గురించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగినది వివిధ రకాల వైరస్ల వల్ల సంక్రమిస్తోన్న వ్యాధులను ఆంగ్లంలో 'జూనాటిక్ డిసీసెస్' లేదా 'జూనోసెస్' అని అంటారు. జూనోస్ అనేవి అంటువ్యాధులు (వైరస్, బ్యాక్టీరియా మరియు పరాన్నజీవులు) ఇవి జంతువుల నుండి మానవులకు జంతువులతో ప్రత్యక్ష లేదా పరోక్ష తాకిడి, వెక్టర్-బోర్న్ లేదా ఆహారం ద్వారా వ్యాపి చెందుతాయి. జూలై 6, 1885 లూయిస్ జూనోటిక్ వ్యాధి అయిన రేబిస్ వైరస్ కు మొదటి వ్యాక్సిన్ ను విజయవంతంగా ఇచ్చినరోజు ఆధునిక సమాజంలో ప్రతి ఇంటిలోనూ పెంపుడు జంతువులు కనిపిస్తున్నాయి. అయితే పెంపుడు జంతువులతో ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా లేకుంటే మన ప్రాణాలకూ ముప్పు తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పెంపుడు జంతువుల నుంచి మనుషులకు వ్యాధులు సంక్రమించకుండా అవగాహన కల్పించేందుకు ఏటా జూలై 6న ప్రపంచ జూనోసిస్ డే ను నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ లెక్చరర్లు పాల్గొన్నారు

# ఎల్లమ్మా కరుణించు... చల్లగా దీవించు

**-కేశవాపురంలో ముగిసిన ఆలయ వార్షికోత్సవ వేడుకలు**





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని కేశవాపురం గ్రామ రెవెన్యూలో వేంచేసి ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఏడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.రేణుకా ఎల్లమ్మ తల్లి కరుణించమ్మ..మమ్మల్ని చల్లగా దీవించు అంటూ అశేష జనవాహిని మధ్య రేణుక ఎల్లమ్మ రథం ముందుకు కదిలింది.డీజే పాటల నడుమ మేళతాళాలతో అమ్మవారి రథం ఊరేగింపుగా రాగా భక్తులు నిండు నీళ్ల బిందెలతో వారబోసుకుంటూ బోనమెత్తి ముందుకు కదలారు. ఆలయ అర్చకులు అమ్మవారికి సుప్రభాత సేవ,అభిషేకం, సహస్రనామ అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులు తమ మొక్కలను తీర్చుకొని బోనాలు సమర్పించుకున్నారు. వార్షికోత్సవ వేడుకలకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# విద్యార్థులకు 20 పలకలు లాంగ్ నోట్ పుస్తకాలు అందజేత




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 5 :** పురపాలక అంబేద్కర్ నగర్ కి చెందిన ఉబ్బన. వేణుబాబులక్ష్మి స్ఫూర్తీ ఫౌండేషన్ చేపట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమం నకు తమ వంతు సహాయంగా 20 పలకలు ,20 లాంగ్ నోట్ పుస్తకాలు ఐదు బలపం పాకెట్స్ విద్యార్థులకు ఇవ్వమని స్ఫూర్తీ ఫౌండేషన్ ప్రతినిధి వరక.రామారావు కు అందించారు వీరి సహాయ హృదయానికి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్ అభినందనలు తెలిపారు.

# పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ , స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**-18 నెలల నుంచి పట్టించుకోకుండా వ్యవరించడం సరైనది కాదు**

**-యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు**

**- ఫీజుల విడుదల కోసం 7 వ తారీకున కలెక్టరేట్ ముట్టడి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగర కేంద్రంలోని నూతన మున్సిపల్ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ర్యాలీని నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్,స్కాలర్ షిప్స్ విడుదల చేయాలనిరాష్ట్రంలో విద్యార్థులు, ప్రైవేటు యాజమాన్యాలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదు అని కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా జూలై 5 నుండి 7 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చింది. జూలై 5న మండల, పట్టణ, నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, జూలై 6న ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు, జూలై 7న జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ధర్నాకుఎస్ఎఫ్ఐ పిలుపు ఇచ్చింది. ఈ ఆందోళన కార్యక్రమాలు ప్రభుత్వం స్పందించి ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కోనసాగింపు ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఆందోళన కార్యక్రమాలలో విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కోరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంకాయల రాజు నగర నాయకులు త్రినాథ్ ,మనోజ్, సతీష్, లోకేష్, ఉదయ్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వం వెంటనే రైతులకు కావాల్సిన ఎరువులు అన్ని తక్షణమే అందించాలి

**:- అఖిలభారత కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసం**

**వైరా సూర్య మేజర్ న్యూస్:-**




ఖమ్మం జిల్లాలో డి ఏ పి యూరియా వంటి ప్రధాన ఎరువులు లభ్యం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరుణుడు ముందస్తుగా కరుణ చూపడంతో పత్తి, ఇతర పంటల సాగు పనులు వేగంగా ప్రారంభమయ్యాయి. కానీ అవసరమైన ఎరువులు మార్కెట్‌లో అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారుఈ విషయమై అఖిల భారత రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా నాయకులు ఎస్.కె ఖాసిం ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన విడుదల చేసిన ప్రకటనలో, "రైతులు వేసిన ఆశలు ఎరువుల కొరతతో తారుమారు అవుతున్నాయి. డీలర్ల వద్ద %ణాూా%, యూరియా లాంటి ప్రాథమిక ఎరువులే లేవు. రైతులు షాపుల చుట్టూ తిరిగినా, వారికి సరైన సమాధానం లభించడం లేదు," అని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎరువులు అందే లేక జిల్లా వ్యవసాయ అధికారులతోటి మీరు పండించే పంటలకు ఈ ఎరువు చేయొద్దు. ఆ ఎరువు ఆ పంట కు వేయవద్దు అని సాకులు చెబుతుందని ఎరువులు అందియలేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అబద్ధ ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు

**రైతుల ఆవేదన:**ప్రస్తుతం రైతులకు కావాల్సిన నాణ్యమైన కాంప్లెక్స్ ఎరువులు లభించకపోవడం వల్ల పంటల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఇది దిగుబడులపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందని రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు వర్షాకాలంలో ఎరువుల అవసరం అత్యంత కీలకం. కానీ ఎరువులు లేక వ్యవసాయ పనులు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు

**డీలర్ల వాదనలు:**డీలర్లు తమ వద్ద ఎరువుల కొరత కారణంగా రైతులకు సరఫరా చేయలేకపోతున్నామని పేర్కొన్నారు. కంపెనీలు సరఫరా చేయడంలో ఆలస్యం చేస్తుండటం, లింకులు పెట్టి ఎరువులు నియంత్రితంగా పంపిణీ చేయడం వల్ల డీలర్లు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. "రైతులు ఏ మందు కావాలన్నా మా వద్ద లేదు అని చెప్పాల్సిన దుస్థితి నెలకొంది. దీని వల్ల రైతులు - డీలర్లు రెండూ సతమతం అవుతున్నారని పేర్కొన్నారు

డీలర్లు మరొక ప్రధాన సమస్యను పేర్కొంటున్నారని ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు భారీగా పెరగడం వల్ల వారు నష్టాలు చవిచూస్తున్నారని తెలిపారు. పెరిగిన ఇంధన ధరలు, లేబర్ ఛార్జీలు, వేర్‌హౌస్ నుంచి మండల కేంద్రాలకు ఎరువులు తీసుకెళ్లే వ్యయ భారం అన్నీ కలసి డీలర్లపై ఒత్తిడి పెంచుతున్నారని ఈ ప్రభావం రైతుల పైన పడుతున్నదని పేర్కొన్నారు

సమస్యలకు పరిష్కార మార్గాలు: ప్రభుత్వాన్ని నేరుగా జోక్యం చేసుకొని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు ప్రభుత్వం నేరుగా ఆన్లైన్ ద్వారా ఎరువులు రైతులకు సరఫరా చేసే విధానం అమలు చేయాలి. పేర్కొన్నారుడీలర్లు నేరుగా కంపెనీ నుంచి ఎరువులను కొనుగోలు చేయగల సౌకర్యాన్ని కల్పించాలనిరైతులకు ఎలాంటి అదనపు ఖర్చులు లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు అందించాలనిఎరువుల పంపిణీలో లింకుల వ్యవస్థను పూర్తిగా తొలగించి, నేరుగా సరఫరా జరిగేలా చూడాలని పేర్కొన్నారుట్రాన్స్‌పోర్ట్ ఖర్చులను కంపెనీలే భరించేలాచూడాలనిప్రభుత్వం స్పందించాల్సిన అవసరం: ఉన్నదని పేర్కొన్నారురైతుల అవసరాల్ని ప్రాధాన్యతనిచ్చే విధంగా వ్యవసాయ శాఖ, జిల్లా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్.కె ఖాసిం అన్నారు. "డీలర్లు పడుతున్న నష్టాలను కూడా ప్రభుత్వమే భరించాలని పేర్కొన్నారు అప్పుడే రైతులకు ఉపశమనం లభిస్తుంది," అని ఆయన పేర్కొన్నారు.రైతుల మద్దతుతో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలి. ఎరువుల లాంటి ప్రాథమిక అవసరాల్లో కల్పించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు.

# నేడు సిపిఐ నగర మహాసభ

**-హాజరుకానున్న పువ్వాడ, కూనంనేని**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్:**

సిపిఐ ఖమ్మం నగర మహాసభ ఆదివారం ఉదయం 10 గంటలకు ముస్తఫానగర్ లోని సెంట్ మేరీస్ హైస్కూల్లో జరుగుతుందని నగర కార్యదర్శి ఎస్కే జానిమియా తెలిపారు. ఈ మహాసభకు ముందు స్థానిక -అంబేద్కర్ సెంటర్ నుండి మహాసభ ప్రాంగణం వరకు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలో సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ఏ పువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని జానిమియా తెలిపారు. మహాసభకు 500 మంది ప్రతినిధులు -హాజరవుతున్నారని, గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందన్నారు.

# కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై నుండి ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు మున్నేరు పాత వంతెన పై నుండి ద్విచక్ర వాహనాలకు మాత్రమే రాకపోకలకు అనుమతిస్తున్నామని ట్రాఫిక్ ఇనస్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. వంతెన కింద చాప్టా రోడ్డు పై జరుగుతున్న మరమ్మతుల అనంతరం తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. అప్పటి వరకు ఇతర వాహనాలు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు కరిగిరి శ్రీ లక్ష్మీ రంగనాథ క్షేత్రంలో తొలిఏకాదశి ( శయన ఏకాదశి )వేడుకలు

**ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం రంగనాయకుల గుట్ట స్వయంభు కరిగిరి శ్రీ లక్ష్మీ రంగనాథస్వామి వారి దేవస్థానము లో ఆదివారం తొలిఏకాదశి ( శయన ఏకాదశి ) సందర్భంగా తెల్లవారుజామున 5.30 గం.లకు ఉత్సవ మూర్తులకు విశేష అభిషేకం , అనంతరం సువర్ణపుష్పార్చన , ఉదయం 9-30 గం.లకు "సుదర్శన హోమము", మధ్యాహ్నం 12-00 గం.లకు మహా పూర్ణాహుతి జరుగును అని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరంగనాథస్వామి వారిని దర్శించుకొని స్వామి వారి అనుగ్రహం పొందగలరని ప్రధాన అర్చకులు బూరుగడ్డ శ్రీధరాచార్యులు కోరారు.

# జై గణేష భక్తి సమితి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన మున్సిపాలిటీ కమిషనర్ అభిషేక్ అగస్త్య (ఐ.ఎ.ఎస్)




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ కమిషనర్ అభిషేక్ అగస్త్య (ఐ.ఎ.ఎస్) తన చాంబర్ లో జై గణేష భక్తి సమితి కి సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడారు . ప్రకృతి ప్రేమికులు మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలి అని , నిజానికి ప్రతి ఒక్కరూ ఇలా మట్టి గణపతిని పూజిస్తే పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారు అవుతారని అన్నారు . ఈ కార్యక్రమంలో జై గణేష భక్తి సమితి తెలంగాణ స్టేట్ పబ్లిసిటీ సెక్రటరీ %�=> ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శ్రీ మైలవరపు మణికంఠ , ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గోపి గొర్రె , సెక్రటరీ గూడూరు దయాకర్ , ఆర్గనైజ్ సెక్రెటరీ మైలవరపు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు .